


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 149 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | ఆదివారం - 19 జులై - 2026 | వెల రూ. 5 /-

# అందెశ్రీ, గద్దర్‌లను అవమానించినందుకే బీఆర్ఎస్ ఓటమి

## - సీఎం రేవంత్ రెడ్డి




**నేటి శుభోదయ, ఘట్‌కేసర్ :** "అందెశ్రీ.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు కవిగా, గాయకుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా పరిచయం ఉండొచ్చు.. కానీ నాకు మాత్రం ఉద్యమకారుడే కాదు.. అందెశ్రీ నాకు ఒక ఆత్మబంధువు" అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "అందెశ్రీ గానంలో ఉన్న గొప్పతనం, వారి గళంలో ఉన్న స్ఫూర్తి.. ఈనాడు నేను రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నానంటే... ఆ స్ఫూర్తి నాలో రగిల్చిన మాట నిజం.." అని భావోద్వేగంతో చెప్పారు. .....

2



- ఘట్‌కేసర్‌లో అందెశ్రీ స్మృతివనానికి భూమిపూజ
- అందెశ్రీ ఒక ఆత్మబంధువు అని కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి
- కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- ఏడాదిలోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడి
- తాను సీఎంగా ఉండగా బీఆర్ఎస్ అధికారంలోకి రాదని స్పష్టం

# 'భారత్‌ను గర్వపడేలా చేశారు'..

## - విక్రమ్-1 సక్సెస్ తర్వాత స్కైరూట్‌కు మోదీ ఫోన్!

- విక్రమ్-1 విజయంపై స్కైరూట్‌కు మోదీ ఫోన్
- 'భారత్‌ను గర్వపడేలా చేశారు' అంటూ ప్రశంస
- యువతపై తన నమ్మకం నిజమైందన్న ప్రధాని
- స్కైరూట్ టీమ్ సగటు వయసు 28 ఏళ్లని పవన్ వెల్లడి
- విక్రమ్-1తో అంతరిక్షంలోకి మోదీ రాసిన 'వందేమాతరం' సందేశం



**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** భారత తొలి ప్రైవేట్ రాకెట్ విక్రమ్-1 ప్రయోగం విజయవంతమైన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ స్కైరూట్ బృందానికి ఫోన్ చేసి అభినందించారు. సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో సంబరాలు జరుగుతున్న సమయంలో వచ్చిన ఈ కాల్‌లో యువ శాస్త్రవేత్తల కృషిని ప్రధాని ప్రశంసించారు. స్కైరూట్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు పవన్ కుమార్‌తో మాట్లాడిన మోదీ.. "మీరు భారత్‌ను గర్వపడేలా చేశారు. భారత ఆశయాలను అంతరిక్షంలో నిలబెట్టారు. యువత కలలకు బలమైన పునాది వేశారు" అని అన్నారు. భారత యువతపై తనకున్న నమ్మకాన్ని ఈ బృందం నిజం చేసిందని కొనియాడారు. దీనికి పవన్ స్పందిస్తూ.. తమ బృందం సగటు వయసు కేవలం 28 ఏళ్లు మాత్రమేనని...

2

# 'ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క'

## - సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

- ఉద్యోగాలపై కాంగ్రెస్‌ను నిలదీసిన కేటీఆర్
- 70 వేల ఉద్యోగాలపై బహిరంగ సవాల్
- నోటిఫికేషన్లు కాదు.. లూటిఫికేషన్ జరుగుతోందని విమర్శ
- హామీలు నెరవేర్చకపోతే యువతే తీర్పు చెబుతుందన్న వ్యాఖ్య
- యువ సంగ్రామ సదస్సులో మాట్లాడిన కేటీఆర్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఉద్యోగ 'నోటిఫికేషన్ల' స్థానంలో 'లూటిఫికేషన్లు' చేస్తున్నారని విమర్శించారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ' సదస్సులో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రేవంత్ గుర్తు పెట్టుకో.. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే...

2



# 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు..



- 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రకటించిన కేంద్రం
- ఉత్తమ నటులుగా మమ్ముట్టి, కార్తీక్ ఆర్యన్.. ఉత్తమ నటిగా యామి గౌతమ్
- తెలుగులో పలు విభాగాల్లో సత్తా చాటిన 'పుష్ప 2', 'ఖల్కి', 'కమిటీ కుర్రోళ్లు'
- ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా 'ఆర్టికల్ 370', ఉత్తమ వినోదాత్మక చిత్రంగా 'ఖల్కి'

▸▸ 2

# బహదూర్‌గూడలో మళ్లీ ఉద్రిక్తత.. పోలీసులపై కారం చల్లిన రైతులు

- బహదూర్‌గూడలో భూసేకరణపై ఘర్షణ
- పోలీసులపై కారం చల్లి దాడి చేసిన రైతులు
- కానిస్టేబుళ్లు సహా పలువు పోలీసులకు గాయాలు
- 600 ఎకరాల భూముల స్వాధీనానికి వ్యతిరేకత
- ఐదు రోజులుగా రైతుల ఆందోళన కొనసాగింపు

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడలో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం భూసేకరణ వ్యవహారం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. భూములు స్వాధీనం చేసుకునేందుకు అధికారులు వెళ్లగా రైతులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆగ్రహానికి గురైన కొందరు రైతులు పోలీసులపై కారం చల్లి, రాళ్లు, కుర్చీలు విసురుతూ దాడికి దిగారు. ఈ ఘటనలో పలువురు కానిస్టేబుళ్లు, ఎస్ఐలు, సీఐలకు గాయాలయ్యాయి. గాయపడిన అధికారులకు చికిత్స అందించారు. డీసీపీకి కూడా గాయాలైనట్టు తెలుస్తోంది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం సుమారు 600 ఎకరాల భూమిని సేకరించేందుకు అధికారులు చర్యలు ....

2



# కన్నబిడ్డను అమ్మి..

## కిడ్నాప్ నాటకం ఆడిన తల్లిదండ్రులు

- మహబూబ్‌నగర్‌లో 15 రోజుల పసికందు అమ్మకం
- లక్ష రూపాయలకు బిడ్డను అమ్ముకున్న తల్లిదండ్రులు
- బిడ్డ కిడ్నాప్ అయిందంటూ పోలీసులకు ఫిర్యాదు
- దర్యాప్తులో అసలు నిజం వెల్లడి.. ఇద్దరిపై కేసు



కన్నబిడ్డను లక్ష రూపాయలకు విక్రయించి, ఆపై శిశువు కిడ్నాప్‌నకు గురైనట్లు నాటకమాడిన అమానవీయ ఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో కలకలం రేపింది. మహబూబ్‌నగర్ రూరల్ మండలం, తెలుగుగూడెం ప్రాంతానికి చెందిన కేశవులు, నీలమ్మ దంపతులకు 15 రోజుల క్రితం శిశువు జన్మించింది. అయితే, జూలై 13న తాము బయటకు వెళ్లిన సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బిడ్డను అపహరించుకుపోయారని ..

▸▸ 2

# ఆశ్రమంలో గంజాయి సాగు..

## - ములుగు జిల్లాలో సాధువు అరెస్ట్

- ములుగు జిల్లా ఆశ్రమంలో గంజాయి సాగు గుట్టురట్టు
- ఆధ్యాత్మిక కార్యక్రమాల ముసుగులో అక్రమ పెంపకం
- కాశీకి చెందిన సాధువు శ్రీరామ్ గిరిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఆశ్రమం నుంచి 36 గంజాయి మొక్కల స్వాధీనం

▸▸ 2



### యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు..

# వ్యాపారులపై భారం, వినియోగంపై ప్రభావం?

- యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలు విధించేందుకు ప్రభుత్వ యోచన
- ఈ నిర్ణయం వ్యాపారాల నిర్వహణ వ్యయాన్ని పెంచుతుందని నిపుణుల ఆందోళన
- పెద్ద వ్యాపారులకే నామమాత్రపు రుసుము విధించే అవకాశం
- చిన్న వ్యాపారులు, వ్యక్తిగత లావాదేవీలకు మినహాయింపు కొనసాగింపు

UPI
UNIFIED PAYMENTS INTERFACE

**నేటి శుభోదయ, హైదరాబాద్:** డిజిటల్ చెల్లింపుల రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించాలన్న ప్రతిపాదన ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. ఒకవేళ ఈ నిర్ణయం అమల్లోకి వస్తే, వ్యాపార నిర్వహణ వ్యయం పెరిగి,...

2

### రాష్ట్రంలో గుడిసెలు

# లేకుండా చేస్తాం

## : కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందిస్తామన్న కోమటిరెడ్డి
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని వ్యాఖ్య
- పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్న మంత్రి

2



**నేటి శుభోదయ, వికారాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు అనేవే లేకుండా చేస్తామని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత పక్కా ఇల్లు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని ఆయన కొనియాడారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో రూ.184.15 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పరిగి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు కీలక వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు లేని పేద ప్రజలు సొంతంగా పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. త్వరలోనే అర్హులైన మిగతా వారందరికీ ఇళ్లు ఇచ్చేందుకు రెండో విడత కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. వికారాబాద్ జిల్లాలో రోడ్ల నెట్‌వర్క్ బలోపేతం కోసం రూ.900 కోట్ల నిధులు మంజూరు చేయించామని, అందులో నుంచే పరిగి ....

## ‘భారత్‌ను గర్వపడేలా చేశారు’..

### - విక్రమ్-1 సక్సెస్ తర్వాత స్కైరూట్‌కు మోదీ ఫోన్!

**మొదటిపేజీ తరువాయి..** దీనిపై మోదీ మాట్లాడుతూ.. భారత యువతను నమ్మితే అద్భుతాలు చేయగలరని ఈ విజయం మరోసారి నిరూపించిందన్నారు. ఈ చారిత్రక క్షణంలో తాను కూడా భాగం కావాలనే ఉద్దేశంతోనే ఫోన్ చేసినట్లు చెప్పారు. ‘ఆగమన్’ పేరుతో చేపట్టిన ఈ మిషన్ స్కైరూట్ ప్రయాణానికి ఆరంభం మాత్రమేనని, ముందు ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని మోదీ ఆకాంక్షించారు. ఈ తొమ్మిది నిమిషాల సంభాషణలో భారత అంతరిక్ష రంగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లినందుకు బృందాన్ని అభినందించారు. ప్రయోగానికి ముందు ప్రధాని చేతిరాతలో పంపిన ‘వందేమాతరం’ సందేశాన్ని విక్రమ్–1తో పాటు అంతరిక్షంలోకి తీసుకెళ్లినట్లు పవన్ తెలిపారు. దీనిపై స్పందించిన మోదీ.. జాతీయ గీతానికి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలిచే సందేశం కావడంతోనే ఆ పదాలను రాశానన్నారు. చివరగా “ముందుకు సాగండి... మరింత ఎత్తుకు ఎగరండి... నేను మీ వెంటే ఉంటాను” అంటూ స్కైరూట్ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

## బహదూర్‌గూడలో మళ్లీ ఉద్రిక్తత..

### పోలీసులపై కారం చల్లిన రైతులు

**మొదటిపేజీ తరువాయి..** చేపడుతున్నారు. అయితే తమ భూములను ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వబోమంటూ రైతులు ఐదు రోజులుగా నిరసన కొనసాగిస్తున్నారు. తమకు స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. భూముల స్వాధీన ప్రక్రియ కోసం శనివారం ఉదయం హైడ్రా అధికారులు భారీ బందోబస్తుతో అక్కడికి చేరుకున్నారు. అధికారులు ముందుకు సాగేందుకు ప్రయత్నించగా రైతులు అడ్డుకున్నారు. ఉదయం మొదలైన ఉద్రిక్తత సాయంత్రానికి మరింత తీవ్రరూపం దాల్చింది. పరిస్థితి చేదాటడంతో డీసీపీ యోగేశ్ గౌతమ్ రంగంలోకి దిగారు. వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇది ఆరంభం మాత్రమేనని, చర్చలు జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా కలెక్టర్‌కు విన్నవించుకునే అవకాశం కల్పిస్తారని చెప్పారు. రైతుల అనుమతి లేకుండా ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోబోరని హామీ ఇచ్చారు. అయినప్పటికీ.. రైతులు వెనక్కి తగ్గలేదు. నిరసన కొనసాగిస్తామని భీష్మించారు.

## రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేస్తాం

### - కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**మొదటిపేజీ తరువాయి..** నియోజకవర్గానికి రూ.184.15 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రవాణా వ్యవస్థ మెరుగైతేనే పరిశ్రమలు వచ్చి స్థానిక యువతకు ఉపాధి పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి తీరుతామని మాట ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి... నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

## యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు..

### వ్యాపారులపై భారం, వినియోగంపై ప్రభావం?

**మొదటిపేజీ తరువాయి..** తద్వారా వినియోగదారుల కొనుగోలు శక్తిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, యూపీఐ వ్యవస్థను దీర్ఘకాలికంగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం ప్రాథమికంగా పెద్ద వ్యాపార సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఈ రుసుములను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. ముఖ్యంగా ఏడాదికి రూ. 1 కోటి నుంచి రూ. 1.5 కోట్లు పైచిలుకు టర్నోవర్ ఉన్న వ్యాపారులపై 0.05 శాతం నుంచి 0.07 శాతం వరకు నామమాత్రపు ఎండీఆర్ విధించే అవకాశాలను పరిశీలిస్తోంది. కాగా, చిన్న వ్యాపారులు, కిరాణా దుకాణాలు మరియు వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలకు మాత్రం ప్రస్తుతమున్న మినహాయింపును కొనసాగించే అవకాశం ఉంది. 2020 జనవరి నుంచి యూపీఐ లావాదేవీలపై జీరో–ఎండీఆర్ విధానం కొనసాగుతోంది. దీనివల్ల డిజిటల్ లావాదేవీలు గణనీయంగా పెరిగినప్పటికీ, బ్యాంకులు మరియు పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లపై ఆర్థిక భారం అధికమైంది. ప్రభుత్వం ఏటా సుమారు రూ. 2,000 కోట్ల ప్రోత్సాహకాలను అందిస్తున్నప్పటికీ, ఇవి పరిశ్రమ మొత్తం నిర్వహణ ఖర్చులలో కేవలం 11 శాతాన్ని మాత్రమే భర్తీ చేస్తున్నాయని అంచనా. ఈ నేపథ్యంలో, యూపీఐ వ్యవస్థ మనుగడ సాగించాలంటే నామమాత్రపు రుసుము అనివార్యమనీ పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. ఒకవేళ కొత్తగా ఛార్జీలు విధిస్తే, వ్యాపారులు ఆ భారాన్ని వస్తువుల ధరలు పెంపు లేదా రాయితీల తగ్గింపు ద్వారా వినియోగదారులపైకి మళ్లించే ప్రమాదం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇది పరోక్షంగా వినియోగంపై ప్రభావం చూపవచ్చని వారు భావిస్తున్నారు. ఎండీఆర్ ప్రభావం పరోక్షంగా చిన్న వ్యాపారాలపై కూడా పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఏదేమైనా, డిజిటల్ చెల్లింపుల వృద్ధికి విఘాతం కలగకుండా, వ్యవస్థ స్థిరత్వాన్ని కాపాడేలా ప్రభుత్వం సమతుల్యమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అందెశ్రీ, గద్దర్‌లను అవమానించినందుకే

# బీఆర్‌ఎస్ ఓటమి

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ జయంతి సందర్భంగా ఘట్‌కేసర్‌లో వారి స్మృతి వన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అందెశ్రీకి పుష్పాంజలి ఘటించారు. భార్య మల్లుబాయి, కుమార్తెలు వాక్కులమ్మ, వెన్నెల, వేకువ కుమారుడు దత్తుల సమక్షంలో స్మృతివన నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “కవి, గాయకుడు, ఉద్యమకారుడు.. నాకు ఆత్మబంధువుగా మారాడు. నా కుటుంబ సభ్యుడయ్యారు. మా కుటుంబంలో మేం ఏడుగురం అన్నదమ్ములం. నేను నాలుగో వాడిని. నాకు మా పెద్దన్ననే స్ఫూర్తి. తమ్ముడు ఒక స్థాయిలో ఉండాలని మా అన్న ఎన్నో కలలు గన్నడు. నేను ఎదుగుతున్న క్రమంలో నేను మా అన్నను కోల్పోయా. ఆ తర్వాత నాకు కనిపించిన పెద్దన్న అందెశ్రీ” అని చెప్పారు. ఈ సందర్భంగా అందెశ్రీతో జరిగిన పరిచయ ప్రస్థానం, సాన్నిహిత్యాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. తెలంగాణ గడ్డపైన ఆధిపత్యం ప్రదర్శించాలనుకున్నప్పుడు, ఈ తెలంగాణను ఆక్రమించుకుని దోచుకోవాలనుకుంటే ఏ తరమైనా అందెశ్రీ మళ్లీ పుడుతాడని హెచ్చరించారు. “అందెశ్రీ స్ఫూర్తి మన గుండెల్లో నిత్యం కొలువై ఉంటుంది. ఒక స్ఫూర్తి ప్రదాతగా అందెశ్రీ అందరి గుండెల్లో ఉంటారు. అందెశ్రీ స్ఫూర్తే ప్రజా ప్రభుత్వానికి శ్రీరామ రక్ష. అందెశ్రీ, గద్దర్ స్ఫూర్తితో ప్రభుత్వం ఉంటుంది” అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో రెక్కలు ముక్కలు చేసుకొని.. గొంతుని, జీవితాలను ఉద్యమానికి అంకితం చేసిన 9 మందిని గుర్తించి .. పార్టీని, జెండాను చూడకుండా.. సత్కరించి ప్రతి కుటుంబానికి రూ. కోటి అందజేశాం. ఇది నా సొమ్ము కాదు. ప్రజల సొమ్ము అని చెప్పారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ.. మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు.. వంటి ఎన్నో పాటలు.. అవి పాటలు కాదు. తూటాలై.. ప్రజా వ్యతిరేక పాలకుల గడీలను కుప్పకూల్చే మహా ఫిరంగులై పేలాయని ముఖ్యమంత్రి అందెశ్రీని స్మరిస్తూ పేర్కొన్నారు. పదాలపై పదాలు పేర్చి తెలంగాణ ప్రజల గుండెల్లో అందెశ్రీ రగిల్చిన ఉద్యమ స్ఫూర్తి, ఈ గడ్డపై పుట్టిన ప్రతి బిడ్డను ఉద్యమంవైపు నడిపించిన ఉద్యమకారుడని స్మరించుకున్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన అనంతరం 2024 జూన్ 2వ తేదీన జయ జయహే తెలంగాణ.. గీతాన్ని రాష్ట్ర గీతంగా జాతికి అంకితం చేసిన సందర్భంలో అందెశ్రీ భావోద్వేగానికి లోనైన సందర్భాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

## ‘ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క’

### - సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

**మొదటిపేజీ తరువాయి..** దారుణంగా ఉంటుంది” అని హెచ్చరించారు. “ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క. కాంగ్రెస్ ప్రభుత్వానికి యువతే తగిన గుణపాఠం చెబుతుంది. ప్రజలు, నిరుద్యోగ యువత ఈ అవమానాలను ఎప్పటికీ మర్చిపోరు” అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రపంచంలోనే అతిపెద్ద మోసమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్‌నగర్‌లో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఉద్యోగాల క్యాలెండర్‌ను పక్కన పెట్టి జేబులు నింపుకోవడంపైనే దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు 70 వేల ఉద్యోగాలు నిజంగానే ఇచ్చి ఉంటే.. అందుకు సంబంధించిన నోటిఫికేషన్లతో సహా నిరూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అలా నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొని రాహుల్ గాంధీకి జై కొడతానని ప్రకటించారు. ఈ సభ కాంగ్రెస్ చేసిన ‘మహా ద్రోహాన్ని’ యువతకు గుర్తు చేసేందుకేనని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతపై పోలీసులు దాడులు చేయడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. యువత ఆకాంక్షలను అర్థం చేసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో జారీ చేసిన నోటిఫికేషన్లకే ఇప్పుడు నియామక పత్రాలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రెడిట్ తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. ఒక మంత్రి ఒక మాట, మరో మంత్రి మరో మాట చెబుతూ ఉద్యోగాల విషయంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో భూములు, ఇసుక లూటీ జరుగుతోందని, ప్రజలు హామీల గురించి ప్రశ్నిస్తే వారిని అవమానిస్తున్నారని విమర్శించారు.

## 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు..

**మొదటిపేజీ తరువాయి..** భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించింది. 2024 సంవత్సరానికి గాను జనవరి 1 నుంచి డిసెంబర్ 31 మధ్య సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలకు ఈ అవార్డులను అందించనున్నారు. ఈసారి జాతీయ అవార్డుల వేదికపై తెలుగు సినిమా తన సత్తాను చాటింది. 'పుష్ప 2: ది రూల్', 'ఖల్కి 2898 ఏడీ', 'కమిటీ కుర్రోళ్లు', 'లక్కీ భాస్కర్', '35 చిన్న కథ కాదు' చిత్రాలు పలు విభాగాల్లో పురస్కారాలు గెలుచుకుని తెలుగు సినిమా కీర్తిని ఇనుమడింపజేశాయి. ప్రముఖ మలయాళ నటుడు మమ్ముట్టి ('భ్రమయుగం') మరియు హిందీ నటుడు కార్తీక్ ఆర్యన్ ('చందూ ఛాంపియన్') ఉత్తమ నటుడి పురస్కారాన్ని పంచుకోగా, 'ఆర్టికల్ 370' చిత్రంలో అద్భుత నటనకు గాను యామి గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసిన ఇతివృత్తంతో తెరకెక్కిన 'ఆర్టికల్ 370' ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా నిలిచింది. 'అమరన్' చిత్రానికి రాజ్ కుమార్ పెరియసామి ఉత్తమ దర్శకుడిగా పురస్కారం అందుకున్నారు. ఫీచర్ ఫిల్మ్స్ జ్యూరీకి ప్రముఖ దర్శకుడు జయరాజ్ ఛైర్మన్‌గా వ్యవహరించారు.

## కన్నబిడ్డను అమ్మి.. కిడ్నాప్ నాటకం ఆడిన తల్లిదండ్రులు

**మొదటిపేజీ తరువాయి..** వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన ఐసీడీఎస్ అధికారులకు తల్లిదండ్రుల ప్రవర్తనపై అనుమానం కలగడంతో, వారు పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో పోలీసులు తమదైన శైలిలో విచారణ జరపగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. బిడ్డ కిడ్నాప్ అవలేదని, తల్లిదండ్రులే స్వయంగా తరుణ్, భీమయ్య అనే ఇద్దరు వ్యక్తులకు లక్ష రూపాయలకు శిశువును విక్ర యించినట్లు తేలింది. దీంతో పోలీసులు తరుణ్, భీమయ్యలపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 137 కింద కేసు నమోదు చేశారు. వారిద్దరూ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపిన అనంతరం బిడ్డ తల్లిదండ్రులు కేశవులు, నీలమ్మలపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## ఆశ్రమంలో గంజాయి సాగు.. ములుగు జిల్లాలో సాధువు అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి..** ఆధ్యాత్మిక కేంద్రం ముసుగులో గంజాయి సాగు చేస్తున్న ఒక సాధువును తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. ములుగు జిల్లా తాండూరు మండలంలోని ఒక ఆశ్రమంలో ఈ ఘటన వెలుగుచూసింది. కాశీకి చెందిన శ్రీరామ్ గిరి అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు గోవిందరావుపేటలోని ఆశ్రమంపై మెరుపు దాడి చేశారు. ఆశ్రమ ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించగా, అక్రమంగా సాగు చేస్తున్న 36 గంజాయి మొక్కలు బయటపడ్డాయి. వాటిని వేర్లు సహా స్వాధీనం చేసుకున్న పోలీసులు, అక్కడే లభించిన కొంత ఎండిన గంజాయిని కూడా సీజ్ చేశారు. నమూనాలను తదుపరి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. నిందితుడైన శ్రీరామ్ గిరి తన సోదరితో కలిసి ఈ ఆశ్రమంలో నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పేరుతో స్థానికులను నమ్మిస్తూ, చాటుగా గంజాయి సాగు చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నిందితుడిపై



సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేసినట్లు అధికారులు వివరించారు. పవిత్రమైన ఆశ్రమంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు సాగడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీ నిరసన

**షాద్నగర్, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలని మరియు స్థానిక దర్గాను కాపాడాలని డిమాండ్ చేస్తూ స్థానికులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. 'డంపింగ్ యార్డ్ హటావో – దర్గా బచావో' అనే నినాదంతో ఈ ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జేఏసి ఛైర్మెన్ అంబటి ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ, తాము శాంతియుతంగా దర్గా నుండి కలెక్టరేట్ వరకు 'చలో కలెక్టరేట్' ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అయితే, ఉదయం 5 గంటల నుంచే పోలీసులు తమ కార్యకర్తలను, స్థానిక ప్రజలను ఎక్కడికక్కడ అరెస్టు చేసి, వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారని ఆయన ఆరోపించారు.నాయకులు లేకపోయినప్పటికీ, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ నిరసనను




వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తాము ఎవరి ఆస్తులకు నష్టం కలిగించడం లేదని, శాంతియుతంగానే నిరసన తెలుపుతామని స్పష్టం చేస్తూ, తమకు సహకరించాలని పోలీసులను కోరారు.

## యువ సంగ్రామ సదస్సుకు సంగారెడ్డి నుంచి భారీగా తరలిన విద్యార్థులు, యువజన నాయకులు

**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన "యూత్ డిక్లరేషన్" హామీలను అమలు చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగ యువతను మోసం చేసిందని ఆరోపిస్తూ, భారత్ రాష్ట్ర సమితి (BRS) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ★"యువ సంగ్రామ సదస్సు"★లో పాల్గొనేందుకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచి విద్యార్థులు, యువజన నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు.సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు, యువ కిశోరం చింతా సాయినాథ్ పర్యవేక్షణలో విద్యార్థులు, యువజన నాయకులు ఉత్సాహంగా సదస్సుకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, పరీక్షల నిర్వహణ, యువత సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. యువత సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసి, వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న యువ సంగ్రామ సదస్సు విజయవంతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు శ్రీహరి, జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్ నాయక్, కౌన్సిలర్ సోమశేఖర్, యువజన



విభాగం అధ్యక్షుడు వాజీద్, నాని, సదాశివపేట, కొండాపూర్, కంది, సంగారెడ్డి మండల, పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు పాండు నాయక్, రోషన్, నాగేష్, ఏజాజ్, అఖిల్, చిన్నా, అక్షయ్, కార్తిక్, నవీన్, సందీప్ గౌడ్, పవన్, యువ సర్పంచులు హరిప్రసాద్, వినోద్, సందీప్, ఖాదర్, సుభాష్, అలాగే నాయకులు చక్రి, నగేష్, బాబుజీ, శేఖర్, పర్వేద్ ప్రభాకర్ రెడ్డి, డప్పు నర్సింహులు, అహ్మద్, సాయి కిరణ్ రెడ్డి, చందు, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబ తండా పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ -ఎస్ఎంసీ కమిటీ ఎన్నిక

**నిజామాబాద్, నేటి శుభోదయ :**
సిరికొండ మండలం జగదాంబ తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ విద్యా సామగ్రికి ఏఈ తిరుపతి ఆర్థిక సహాయం అందించారు. గ్రామ సర్పంచ్ మాలవత్ సుగుణ చేతుల మీదుగా విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాలవత్ సుగుణ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు.అనంతరం పాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (SMC) ఎన్నిక నిర్వహించగా, కమిటీ సభ్యులుగా రమేష్, హేమ, వినోద్ తదితరులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు రవి నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి , పంచాయతీ సెక్రటరీ పాషా, ఉప సర్పంచ్ గణేష్,



వార్డు సభ్యులు నితిన్, మంజుల, మహిపాల్, గంగాధర్, వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీ స్థాపన మా హయాంలోనే -పువ్వాడ

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లాలో గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీ స్థాపనకు మాజీ మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్ ఆనాడే చొరవ తీసుకున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే రూ.300 కోట్ల పెట్టుబడితో గోద్రేజ్ గ్రూప్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో శ్రీకారం చుట్టి మాజీ మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్ చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆయిల్ పామ్ సాగును విస్తరించి, రైతులకు అధిక ఆదాయం కల్పించడం, దేశంలో వంటనూనెల దిగుమతులను తగ్గించడం లక్ష్యంగా అనేక చర్యలు చేపట్టింది. రైతుల పండించిన పంటలను సమయానికి కొనుగోలు చేసి ప్రాసెస్ చేయడానికి ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించింది ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అందులో భాగంగా వివిధ జిల్లాల్లో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసింది అప్పటి కృషి ఫలితంగా ఖమ్మం జిల్లాలో గోద్రేజ్ అగ్రోవెట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ఏర్పాటు అయింది. గోద్రేజ్ అగ్రోవెట్‌తో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టి రైతులకు మార్కెట్, ఉపాధి అవకాశాలు పెంచాలని లక్ష్యంగా ఈ ప్రాజెక్టుకు అప్పటి మంత్రి కేటీఆర్, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితరులు శంకుస్థాపన చేశారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును మిషన్ మోడ్‌లో విస్తరించే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించింది. రైతులకు పరిశ్రమలతో అనుసంధానం కల్పించే విధానాన్ని అనుసరించింది ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు పెట్టుబడులను ప్రోత్సహించింది. తెలంగాణను ఆయిల్ పామ్ ఉత్పత్తిలో అగ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దడం రైతుల ఆదాయాన్ని పెంచడం వంటనూనెల దిగుమతులపై దేశ ఆధారాన్ని తగ్గించడం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, పారిశ్రామికాభివృద్ధికి ఊతమివ్వడం వంటి అంశాలపై బీఆర్ఎస్ ప్రభుత్వం కీలకంగా కృషి చేసింది. భారతదేశం తినే వంటనూనెలలో అధిక భాగాన్ని దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో, దేశీయ ఆయిల్ పామ్ ఉత్పత్తి పెరగడం ద్వారా దిగుమతులపై ఆధారపడటం తగ్గించి ఆహార నూనెల స్వయం




సమృద్ధి లక్ష్యానికి ఈ తరహా ప్రాజెక్టుల స్థాపనకు ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తోడ్పాటు అందించింది.

**ఆయిల్ పామ్ రంగానికి బీఆర్ఎస్ బలమైన పునాది : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణ, రైతులకు సమీపంలో ప్రాసెసింగ్ సౌకర్యాలు, పరిశ్రమల ఏర్పాటు వంటి చర్యల ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో పనిచేసి ఆయిల్ పామ్ రంగానికి బలమైన పునాది వేశాం. తెలంగాణను ఆయిల్ పామ్ ఉత్పత్తిలో అగ్రగామి రాష్ట్రంగా నిలపడం కొరకు ఖమ్మం జిల్లాలో ఈ గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీ స్థాపనకు కృషి చేశాం అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు.

## ధర్పల్లిలో 100 శాతం SIR ఆన్‌లైన్ పూర్తి చేసిన బిఎల్‌ఓలకు ఘన సన్మానం



**నిజామాబాద్, నేటి శుభోదయ :**
ధర్పల్లి మండలంలో ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించి, నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకున్న పలువురు బూత్ స్థాయి అధికారులను (BLO) శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని గోవిందుపల్లి, కోట్లకుపల్లి, సీతాయిపేట్, నడిమి తండా గ్రామాలకు చెందిన బిఎల్‌ఓలు తమ పరిధిలోని SIR ఆన్‌లైన్ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ టి. శాంత బిఎల్‌ఓలకు శాలువాలు కప్పి, అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్ణీత సమయంలోగా, పూర్తి పారదర్శకతతో ముగించడం అభినందనీయమన్నారు. మిగిలిన వారు కూడా ఇదే స్ఫూర్తితో తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో సాయిలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) రాజేశ్వర్ మరియు రెవెన్యూ సిబ్బంది, పలువురు బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.


## సర్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎం ఎల్ ఏ డాక్టర్ బానోత్ చంద్రావతి



**ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ :**
సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొన్ని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి అని వైరా అసెంబ్లీ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ బానోత్ చంద్రావతి తెలిపారు. శనివారం ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, అమ్మపాలెం గ్రామంలో సర్ కార్యక్రమం ఎలా జరుగుతుంది, ఎంతమందికి గణన ఫారం లు ఇచ్చారు, అంత సక్రమంగా ఉందా లేదా ఫారం పూర్తి చేయడంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను చర్చించడానికి వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతి అమ్మపాలెం గ్రామ పంచాయతీలో బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కిలారు మాధవరావు, మాజీ సర్పంచ్ చిలుకూరి నాగేంద్రమ్మ, బిఎల్ఏ కామసాని నాగేశ్వరరావు, జడ రాజకుమార్, తేజావత్ రామ్మూర్తి, తేజావత్ రాము, గ్రామ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబుతో కలసి సందర్శించారు. అక్కడున్న పంచాయితీ కార్యదర్శి, బిఎల్ఓ తో సర్ పై చర్చించారు. కార్యక్రమం అనంతరం చంద్రావతి గ్రామంలో వృద్ధులను ఆప్యాయతగా పలకరించి వారి యొక్క ఓటు వివరాలు అందజేశారా, లేదా తెలుసుకున్నారు. అదే గ్రామంలో గ్రామ ఓటర్లతో చర్చించారు. ఆ తదనంతరం కార్యకర్తలకు బిఎల్ఎ కు తగు సూచనలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల నాయకులు కిలారు మాధవ రావు, షేక్ ఖాదర్ బాబు, జడ రాజకుమార్, రావెల శ్రీనివాసులు, పుప్పాల రామలింగం, దారగని వెంకటేశ్వర్లు, ఎస్కే ఇబ్రహీం, ఎస్ కే చాందిమియా, చవగాని సైదులు, చవగాని వెంకట పిచ్చయ్య, పసుపులేటి కృష్ణయ్య, అయినాల ముక్కంటి, చిలుకూరి ప్రసాద్, బానోతు నాగేశ్వరరావు, గుగులోత్ కృష్ణ, బొమ్మగాని వీరయ్య, జడ లక్ష్మయ్య, జడ సంగయ్య, అంబాల అయోధ్య, అంబాల ఉదయ్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఘనంగా గ్రీన్ కలర్ డే

**ఖమ్మం, నేటి శుభోదయ**
ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల ప్రీ-ప్రైమరీ విభాగంలో "గ్రీన్ కలర్ డే" వేడుకలను "మొక్కలు పెంచాలి – వాతావరణం ను కాపాడండి " అనే థీమ్‌తో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి మొక్కలు నాటడం, ప్రకృతి అంశాలపై ప్రదర్శనలు, పాటలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా.గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ




చిన్నప్పటి నుంచే పిల్లల్లో ప్రకృతి ప్రేమ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలని అన్నారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గ్రీన్ కలర్ డే వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో రంగుల పరిజ్ఞానంతో పాటు ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా,సిఆర్ఓ కాట్రగడ్డ మురళీ కృష్ణ,క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ –ఉపాధ్యాయులు, విద్యార్థినీ–విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు మంజూరైన వాహనాలను పంపిణీ చేయండి



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
జిల్లాలో దివ్యాంగులకు మంజూరైన స్కూటీలను వెంటనే వంజూరు చేయాలని టీడీజేపీసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య కోరారు. దివ్యాంగుల మరియు వయోవృద్ధుల అధికారిణి ప్రమీల ను సంఘం ప్రతినిధులు శనివారం కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పాలేరు నియోజకవర్గంలో దివ్యాంగులకు 23 స్కూటీలు మంజూరై ఆరు నెలలు గడుస్తున్నా... నేటికి పంపిణీ చేయలేదని వాపోయారు. జిల్లాలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల పోస్టుల ను వెంటనే భర్తీ చేయాలని కోరారు. జిల్లా దివ్యాంగుల వేల్ఫేర్ కమిటి డైరెక్టర్ లేక సమస్యలను చెప్పుకునే అవకాశం లేకుండా ఉందన్నారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై క్షేత్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. తమ పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా అధికారిణి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నజీర్, కె.సురేష్, జిల్లపల్లి వెంకటేశ్వర్లు, ఇస్లావత్ రామారావు, మల్లేల రమాదేవి, బిందు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాల-గుడిపూడి



**ఖమ్మం , నేటి శుభోదయ :**
ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలని నెమలి పూరి తండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసు రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రతి నెల మూడవ శనివారం ఏర్పాటు చేసిన సందర్భంగా ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించబడుతుందని, అదేవిధంగా మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ మొదలగు విద్యార్థులకు అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లీదండ్రుల చేత ఆరు ముఖ్యమైన వాగ్దానాలను చేయించారు. ఒకటి ప్రతిరోజు పిల్లలను బడికి పంపించాలి, రెండు పిల్లలు బడికి రాకపోతే టీచర్స్ కు తెలపాలి, మూడు ప్రతిరోజు బడిలో ఏమి జరుగుతుందో పిల్లలను అడిగి తెలుసుకోవాలి, నాలుగు పిల్లలను ఇంటి దగ్గర చదివిస్తాము, అయదు బడిలో జరిగే ప్రతి పేటీఎం కు హాజరవుతాము, ఆరు ప్రతినెల ఒకసారి బడికి వెళ్లి పిల్లవాడి ప్రగతిని చర్చిస్తాను. అని అందరితో వాగ్దానం చేయించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఏపిసి చైర్మన్ జి బుజ్జి ఉపాధ్యాయులు నునావత్ వెంకన్న, ఏ రాము తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో మెరిసిన నీట్ ఆణిముత్యాలు..



**కేశంపేట, నేటి శుభోదయ :**
కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కమ్మరి రమేష్, కమ్మరి అనిత దంపతుల కుమార్తెలు కమ్మరి వైష్ణవి, కమ్మరి రక్షిత నీట్–2026 పరీక్షలో చెరో 514 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు సోదరీమణులు ఒకే మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది.వీరిద్దరూ గురుకుల విద్యాలయంలో ఇంటర్మీడియట్ వరకు చదివి తొలిసారి నీట్ పరీక్ష రాసినా ఆశించిన ఫలితం రాలేదు. అయితే నిరాశ చెందకుండా మరోసారి ప్రయత్నించాలనే పట్టుదలతో తల్లిదండ్రులను ఒప్పించారు. ఆర్థికంగా సాధారణ స్థితిలో ఉన్నప్పటికీ, తమ కుమార్తెలు డాక్టర్లుగా ఎదగాలన్న లక్ష్యంతో తల్లిదండ్రులు అప్పులు చేసి హయత్‌నగర్‌లోని డాక్టర్స్ నీట్ అకాడమీలో కోచింగ్ ఇప్పించారు.తల్లిదండ్రుల త్యాగాన్ని వమ్ము చేయకుండా వైష్ణవి,రక్షిత ఎంతో కష్టపడి చదివి రెండో ప్రయత్నంలో చెరో 514 మార్కులు సాధించి కుటుంబంతో పాటు గ్రామానికి కూడా గర్వకారణంగా నిలిచారు. వారి విజయం కష్టపడితే లక్ష్యాన్ని తప్పకుండా చేరుకోవచ్చనే సందేశాన్ని యువతకు అందిస్తోంది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, మిత్రులు, బంధువులు సోదరీమణులను అభినందిస్తూ వారి భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయం ఇప్పలపల్లి గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంతో పాటు కేశంపేట మండలానికి గర్వకారణంగా నిలిచింది.

# 18 నుండి 102కి చేరిన విద్యార్థుల సంఖ్య

## -సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు అభినందనలు



**నిజామాబాద్, నేటి శుభోదయ :**
సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామం గతంలో ఈ ప్రభుత్వ పాఠశాలలో కేవలం 18 మంది విద్యార్థులు మాత్రమే ఉండగా.. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పాఠశాలలో వసతులు కల్పించి, ప్రభుత్వ బడి ప్రాముఖ్యతను వివరించడం ద్వారా ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగి 102 మందికి చేరింది.ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, విద్యార్థుల సంఖ్య పెంపునకు అహర్నిశలు కృషి చేసిన స్థానిక సర్పంచ్ మల్లేష్, ఉపసర్పంచ్ రమేష్ మరియు వార్డు సభ్యులను ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం.. కొత్త పేరెంట్స్ కమిటీ ఎన్నిక పాఠశాలలో శనివారం నాడు విద్యార్థుల తల్లిదండ్రులతో ఒక ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి మరియు విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పాఠశాల నూతన పేరెంట్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకే పంపించాలని కోరారు. రాబోయే రోజుల్లో పాఠశాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి గ్రామస్థులు, కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు సమన్వయంతో సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, కొత్తగా ఎన్నికైన పేరెంట్స్ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో సర్వజ్ఞ స్కూల్ విద్యార్థికి కాంస్య పతకం

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఢిల్లీ ఎన్.సి.ఆర్ పరిధిలోని గ్రేటర్ నోయిడాలో గల గౌతమ్ బుద్ధ యూనివర్సిటీ వేదికగా ఈ నెల జూలై 12 నుండి 14 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హెచ్.సి.ఎల్ ఫౌండేషన్ స్పోర్ట్స్ ఫర్ చేంజ్ నేషన్ ఫైనల్స్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో సర్వజ్ఞ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మన ప్రాంతానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారు. ఈ జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో సర్వజ్ఞ పాఠశాల విద్యార్థి ఎస్.కె. సాహిల్ ఫజల్ అసాధారణమైన ఆటతీరుతో రాణించి టేబుల్ టెన్నిస్ విభాగంలో కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. అదేవిధంగా, పాఠశాలకే చెందిన మరో విద్యార్థి ఇ. హరి జాతీయ స్థాయి పోటీల్లో చురుగ్గా పాల్గొని తన ప్రతిభను చాటుకుంటూ ప్రశంసా పత్రం అందుకున్నారు.జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను సర్వజ్ఞ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ కె. నీలిమ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, "మా విద్యార్థులు జాతీయ స్థాయి వేదికపై ప్రతిభ చాటి పతకాలు సాధించడం ఎంతో గర్వకారణం. కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించేలా సర్వజ్ఞ స్కూల్ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది. భవిష్యత్తులో ఈ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాము," అని తెలిపారు. డైరెక్టర్ కె. నీలిమ మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల, క్రీడా శిక్షకుల కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. విజే




తలుగా నిలిచిన సాహిల్ ఫజల్, హరిలను ప్రిన్సిపాల్స్, పి.ఇ.టి, పాఠశాల అధ్యాపక బృందం, తోటి విద్యార్థులు ఘనంగా అభినందించారు.

# వర్షాలు తక్కువ..
# రైతులు మెట్ట పంటల వైపు దృష్టి సారించాలి







**ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ :**
ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు మొండిపట్టు వీడి, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలని, అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు మొండిపట్టు వీడి, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలని, అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో మంత్రి,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మండల పర్యటనలో భాగంగా మంత్రి, పలు చోట్ల శంకుస్థాపనలు చేశారు. మల్లాయిగూడెంలో రూ. 2.52 కోట్లతో పెరికసింగారం ఎన్ఎస్పీ కెనాల్ నుంచి భగవాన్ తండా మీదుగా మల్లాయిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, రూ. 20 లక్షలతో నిర్మించే గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం కోక్యా తండాలో రూ. 1.69 కోట్లతో లింగారం తండా నుంచి లోక్యా తండా ఎన్ఎస్పీ కాలువ వరకు నిర్మించే బీటీ రోడ్డు పనులకు, అగ్రహారంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు మంత్రి చేతుల మీదుగా సంక్షేమ చెక్కుల పంపిణీ జరిగింది. మండల వ్యాప్తంగా 66 మందికి కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా వివిధ అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 111 మంది బాధితులకు రూ. 35.16 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఇప్పటికే 'రైతు భరోసా' అందించి అన్నదాతలకు అండగా నిలిచామని స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని అన్నారు.ప్రజా ప్రభుత్వం పేదవారికి అండగా పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డుల జారీ చేశామన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చామని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళు త్వరలో ఇస్తామని, మూడో, నాలుగో విడతల ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు వస్తాయని మంత్రి అన్నారు. రైతు భరోసా ఎకరాకు 6 వేలు రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక వసతుల కల్పన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి -ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్







- గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- ప్రోటోకాల్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- మినిట్ టు మినిట్ కార్యక్రమ షెడ్యూల్‌ను ఖచ్చితంగా అమలు చేయాలి
- వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా పార్కింగ్ ప్రణాళిక రూపొందించాలి
- అంజనాపురంలో ముఖ్యమంత్రి పర్యటన సభా ప్రాంగణాన్ని, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నేటి శుభోదయ :**
గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. వైరా నియోజకవర్గం కొణిజెర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లు సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, ఇతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం పరిశీలించి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కార్యక్రమంలో ప్రోటోకాల్‌కు అనుగుణంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ప్రతి గ్యాలరీకి స్పష్టమైన గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని, వీఐపీ పాస్‌లను అవసరానికి మించి జారీ చేయరాదని స్పష్టం చేశారు. సభా వేదికను సుమారు 100 మంది బరువును తట్టుకునే విధంగా నిర్మించాలని, అయితే ప్రోటోకాల్ ప్రకారం డయాస్‌పై సీట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మినిట్ టు మినిట్ కార్యక్రమ షెడ్యూల్ ను ముందుగానే సిద్దం చేసి, ప్రతి శాఖ అదే ప్రకారం బాధ్యతలు నిర్వహించేలా చూడాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు శాఖ అత్యంత పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెలిప్యాడ్, సభా ప్రాంగణం, రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. మీడియా, అధికారులు, వీఐపీలు, వీవీఐపీలకు వేర్వేరు ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని, సభా ప్రాంగణంలో అవసరమైన బారికేడింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వ వాహనాలు, వీఐపీ వాహనాలు, ఇతర వాహనాలకు వేర్వేరుగా పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గోద్రెజ్ సంస్థ తరపున కార్యక్రమంలో ప్రసంగించే ప్రతినిధి వివరాలను ముందుగానే ఖరారు చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆడియో, వీడియో ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వీడియోతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను కార్యక్రమంలో ప్రదర్శించే అంశాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రారంభోత్సవ సభకు హాజరయ్యేవారందరికీ స్పష్టంగా కనిపించేలా అవసరమైన ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సభా ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణను జిల్లా పంచాయతీ అధికారి నిరంతరం పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి, మంత్రులకు అందించే ఆహార నాణ్యతను ఆహార తనిఖీ అధికారి స్వయంగా తనిఖీ చేసి ధృవీకరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి అవసరమైన సురక్షిత త్రాగునీటినీ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యనిర్వాహక ఇంజనీర్ సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రోటోకాల్‌కు అనుగుణంగా వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, అత్యవసర వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉండేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం అంతటా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా తగినంత ఇంధనంతో స్టాండ్‌బై జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ ప్రతినిధులతో అన్ని శాఖల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ తమకు అప్పగించిన బాధ్యతలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, పోలీసు అధికారులు, ఆర్ అండ్ బి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి, డీపీఓ రాంబాబు, ఉద్యానవన శాఖ అధికారి అనిత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డు, హనుమాన్ బజారులో "జల్ సంచయ్ జన్ భాగిధారి" (జే.ఎస్.జే.బి) 3.0కార్యక్రమం



**వైరా, నేటి శుభోదయ :** వైరా మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమీషనర్ మేడూరి రామచంద్ర రావు , కౌన్సిలర్ తిరుపతి శివ కుమారి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బి. వెంకట్రావు మెప్మా ఆర్.పి. దుర్గ వార్డు ప్రజలు మరియు మున్సిపాలిటీ సిబ్బంది తో కలసి జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలందరూ భాగస్వాములు కావాలిఅని వైరా మున్సిపాలిటీ పరిధిలోని , భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిపౌరుడు తనవంతు బాధ్యతగా పాల్గొనవలసిందిగా కోరారు ఈసందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు, స్వచ్ఛందసంస్థలు మరియు యువత అందరూ ఈకార్యక్రమంలో చురుకుగా పాల్గొని వర్షపు నీటిసంరక్షణ చర్యలను చేపట్టాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటివృథాను నివారించాలని, భూగర్భజలాలనుపెంపొందించాలని, చెరువులు పరిరక్షించాలని, ప్రతిఇంటిలో వర్షపునీటిసంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలనివిజ్ఞప్తి చేయడమైనది.ప్రతి ఇంటివద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుటకు, భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించుటకు మరియు పర్యావరణ పరిరక్షణకు మన మందరం తోడ్పడవచ్చు.నీటిప్రతిబొట్టుఅమూల్యమైనది. భవిష్యత్తరాలకు నీటిభద్రతను కల్పించాలంటే ప్రతిపౌరుడు బాధ్యతతో వ్యవహరించి నీటిసంరక్షణలో భాగస్వామి కావాలి. ప్రజల సహకారంతోనే ఈకార్యక్రమంవిజయవంతమవుతుందని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని "జల్ సంచయ్ జన్ భాగిధారి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనివిజ్ఞప్తిచేయడమైనది.ఈప్రజాఉద్యమాన్నివిజయవతంచేయడానికి.వైరామున్సిపాలిటీతో కలిసి ప్రతిపౌరుడు స్వచ్ఛందంగాపాల్గొనినీటిసంరక్షణకు కట్టుబడి ముందుకు రావలసిందిగా పేర్కొన్నారు.నీటిని ఆదా చేద్దాం. భావితరాలకు భద్రతకల్పిద్దాం.

## కౌన్సిలర్‌కు కౌన్సిలర్ పరామర్శ

### -అనారోగ్యంతో ఉన్న తమ్మినేని మంగతాయిని పరామర్శించిన దండి రంగారావు

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కౌన్సిలర్, దివంగత నేత తమ్మినేని కృష్ణయ్య సతీమణి తమ్మినేని మంగతాయిని 28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు శనివారం ఆమె నివాసంలో పరామర్శించారు. గత కొంతకాలంగా స్వల్ప అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మంగతాయిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆమె ధైర్యంగా ఉండాలని, ప్రజల ఆశీస్సులతో త్వరలోనే మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.



## సామాన్యుడిలా ఎంపీ రఘురాం రెడ్డి

### -తోపుడు బండి వద్ద టిఫిన్, టీ స్టాల్ వద్ద చాయ్





**అశ్వరావుపేట, దమ్మపేట, నేటి శుభోదయ :**
ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి తనదైన శైలిలో సామాన్యులతో తరచూ మమేకమవుతారు. శనివారం అశ్వరావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన దమ్మపేట మండలం మందలపల్లి గ్రామం మీదుగా వెళ్తుండగా దారి పక్కన ఉన్న ఒక చిన్న తోపుడు బండి వద్ద వాహనాన్ని ఆపించారు. అక్కడ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వేడివేడి ఇడ్లీ, వడలను రుచి చూశారు. టిఫిన్ తిన్న అనంతరం ఎంపీ స్వయంగా ఆ మహిళా విక్రేత వద్దకు వెళ్లి, "ఇడ్లీ చాలా బాగుందమ్మా" అని మెచ్చుకున్నారు. ఎంపీ నోట ఆ మాట విన్న ఆ మహిళా చిరు వ్యాపారి ముఖంలో ఆనందం వెల్లివిరిసింది.

**చాయ్ తాగుతూ.. కార్యకర్తలతో ముచ్చట్లు**
అనంతరం పలు గ్రామాల్లో పర్యటించిన ఎంపీ, అశ్వరావుపేట చేరుకున్నారు. అక్కడ స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని టీ స్టాల్ వద్ద వాహనాన్ని నిలిపి, సాధారణ వ్యక్తిలా అక్కడికి వెళ్లి చాయ్ తాగారు. పార్టీ శ్రేణులు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో సరదాగా ముచ్చటించారు.ప్రజా ప్రతినిధిగా ఉండి కూడా ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా.. అందరితో కలిసిపోతూ ఇలా కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం పట్ల పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి





**వైరా, నేటి శుభోదయ :**
రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో తగినన్ని నిధులను కేటాయించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలని ప్రజాసంఘాల జిల్లా నాయకులు గుడిమెట్ల రజిత, బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, షేక్ నాగుల్ పాష డిమాండ్ చేశారు. శనివారం ఐద్వా, వ్యకాస, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వైరా మండలం రెబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ విద్యా రంగ సమస్యల మీద సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వ్యకాస వైరా రూరల్ మండలం అధ్యక్ష, కార్యదర్శులు బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు షేక్ నాగుల్ పాష విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రారంభించి నెల రోజులు అవుతున్నా విద్యార్థులకు నేటికి కూడా యూనిఫామ్ ఇవ్వలేదని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా మెనూలో ఉదయం బ్రేక్ ఫాస్ట్ ఇవ్వడం లేదని, అలాగే చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని, అందువలన విద్యార్థులు సరైన సమయంలో స్కూలుకు రాలేక పోతున్నామని పలు రకాల సమస్యలను విద్యార్థులు సర్వే బృందానికి తెలియజేశారు* ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా రూరల్ అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ, ఐద్వా సభ్యురాలు షెక్. హుసెన్ బీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాలలోవుండ్రు అక్షర సిరికి మెడికల్ సీట్




**వైరా, నేటి శుభోదయ :** వైరా కు చెందిన న్యూ లిటిల్ ఫ్లవర్ కళాశాల విద్యార్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన నీట్ 2026 ఫలితాల్లో 20 మంది విద్యార్థుల్లో ఎన్ గోపిక అక్షయ ఎం అరుణ అక్షర సిరి యశ్వంత్ ఏంజిల్ విశేష ప్రతిభ కనబరిచి మెడిసిన్ సీట్లు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో న్యూఎరా విద్యాసంస్థల చైర్మన్ వి రమణ రావు, కరస్పాండెంట్ డాక్టర్పి భూమేష్ రావు డైరెక్టర్ కుర్ర సుమన్ మాట్లాడుతూ విద్యార్థులను పాఠశాల స్థాయి నుంచి ఐఐటీనీట్ వంటి జాతీయ స్థాయి పూర్తి పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అనుభవాలు అయిన అధ్యాపక బృందం నిరంతర పర్యవేక్షణ ప్రత్యేక శిక్షణ ఫలితంగానే విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. వైరా డివిజన్లో కళాశాల ప్రారంభమైన 5 ఏళ్ల గా ప్రతి సంవత్సరం మెడిసిన్ సీట్లు సాధించే విద్యార్థులను అందిస్తున్న ఏకైక కళాశాలగా న్యూ ఇయర్ న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ నిలుస్తోందని వారు గర్వం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భువన ప్రసాద్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## -22వ వార్డు కౌన్సిలర్ నాగార్జున




**మధిర టౌన్, నేటి శుభోదయ :** పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మధిర 22వ వార్డు కౌన్సిలర్ దారా నాగార్జున తనదైన శైలిలో స్పందించారు. శనివారం పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి మసీదు రోడ్డు మార్గంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి,ప్రయాణికులకు మరియు స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయన్న సమాచారం మేరకు ఆయన వెంటనే రంగంలోకి దిగారు.మున్సిపల్ సిబ్బందితో జవాన్ నరేష కలిసి యుద్ధ ప్రాతిపదికన ఆ ప్రాంతంలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను ఆయన తొలగింపజేశారు.నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో మొక్కల తొలగింపుతో రహదారి విశాలంగా మారడమే కాకుండా,దోమల బెడద నుంచి స్థానికులకు ఉపశమనం లభించింది.ప్రజా సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్ చూపిస్తున్న చొరవ,వేగం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

# ఎకోప్రెన్యూర్ అవార్డ్స్ 2026లో ప్రత్యేక విభాగం "ఇన్‌స్పైరింగ్ ఎన్‌జీఓ లీడర్‌షిప్" అవార్డు అందుకున్న ఎం.ఏ. ఫర్హా




**న్యూఢిల్లీ, నేటి శుభోదయ :** ఫరాస్ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఎం.ఏ. ఫర్హా ప్రతిష్ఠాత్మకమైన టైమ్స్ ఇంటర్నెట్ ఎకోప్రెన్యూర్ అవార్డ్స్ 2026లో "స్పెషల్ కేటగిరీ – ఇన్‌స్పైరింగ్ ఎన్‌జీఓ లీడర్‌షిప్" అవార్డును అందుకున్నారు. సమాజ సేవ, సుస్థిర అభివృద్ధి, యువత సాధికారత, మహిళా సంక్షేమం మరియు కమ్యూనిటీ అభివృద్ధిలో ఆమె చూపిన విశిష్ట నాయకత్వానికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు.ఫరాస్ వెల్ఫేర్ ఫౌండేషన్ ద్వారా ఎం.ఏ. ఫర్హా విద్య, పర్యావరణ అవగాహన, మహిళా సాధికారత, యువత అభివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారు. అవార్డు స్వీకరించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ"ఈ అవార్డు నాకే కాదు, సమాజంలో మార్పు కోసం నాతో కలిసి పనిచేస్తున్న ప్రతి వాలంటీర్, ప్రతి మద్దతుదారుడు, ప్రతి సేవాభావి వ్యక్తికి చెందింది. మనం కలిసి మరింత సుస్థిరమైన, సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మిద్దాం" అని అన్నారు. ఎం.ఏ. ఫర్హా సేవలు దేశీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు అందుకున్నాయి. ఆమె స్ఫూర్తిదాయకమైన జీవన ప్రయాణాన్ని బిబిసి కూడా డాక్యుమెంటరీ రూపంలో ప్రపంచానికి పరిచయం చేసింది.టైమ్స్ ఇంటర్నెట్ ఎకోప్రెన్యూర్ అవార్డ్స్ 2026లో "ఇన్‌స్పైరింగ్ ఎన్‌జీఓ లీడర్‌షిప్" విభాగంలో ఈ గౌరవం లభించడం, సమాజ సేవలో ఎం.ఏ. ఫర్హా చేస్తున్న కృషికి మరో గొప్ప గుర్తింపుగా నిలిచింది.

# ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ ఆటోనామౌస్ కళాశాలలో యువ నాయకత్వం

## -మహిళా సాధికారతపై ప్రేరణాత్మక ఇంటరాక్టివ్ సెషన్






**ఖమ్మం, నేటి శుభోదయ :** సమస్యల వలయంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి కొటమిట్లాడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వ రావు ఆరోపించారు. మంగళవారం సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు .ఈ సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి . ఈ సర్వేలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకి ఒకే ఒక ఆసుపత్రి ప్రభుత్వ ఆసుపత్రి ఉందని ,ఈ ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా నుండి కాకుండా ఆంధ్రప్రదేశ్, చత్తీస్గడ్, తెలంగాణ నుండి వేల సంఖ్యలో వైద్యం చేయించు కోవడానికి రోగులు వస్తున్నారని, వైద్య సదుపాయాలు సరిగా లేవని అన్నారు. ఓపీలో నిలబడి చీటీ రాయించుకోవాలని, చీటీ రాయించుకోవడానికి లైన్లో సరిపోక జనం కిక్కిరిసిపోతున్నారని అన్నారు . వెంటనే ఒపీ సెంటర్ ని పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మందుల తీసుకునే కౌంటర్ దగ్గర కూడా జనాలు చాలామంది నిలబడి ఉంటున్నారని, మందులు కౌంటర్ ను కూడా మరొకటి పెంచాలని అన్నారు. 575 పడకల ఉన్న ఈ ఆసుపత్రిని వేయి పడకలుగా పెంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలన్నారు. అంతేకాకుండా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తగ్గట్టుగా కాంట్రాక్ట్ డాక్టర్లు కాకుండా రెగ్యులర్ డాక్టర్లను నియమించాలన్నారు. అంతేకాకుండా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గైనకాలజిస్ట్ల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి భవన నిర్మాణాల కోసం 300 కోట్లు మంజూరు చేయాలని అన్నారు. ఇప్పటికే నిర్మించిన కొత్త భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. ఇప్పుడు ఉన్న పాత ఆస్పత్రిలోనే ఓపీలను సౌకర్యవంతమైన విధిగా మార్చడానికి ఇప్పటికే సుమారు 20 కోట్లు మంజూరు అయి ఉన్నాయని, అంతేకాకుండా పాత ఆస్పత్రిని రికన్సెప్ట్ చేసి రోగులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యవంతంగా నిర్మించాలన్నారు. ఇప్పటికే 6 కోట్లకు మంజూరైన ఎమ్మారై ని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి మూలన పడేసిన స్కానింగ్ సెంటర్ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మారై, స్కానింగ్ లేకపోవడం వల్ల నిరుపేదలు పరీక్షలు చేయించుకోవాలంటే వేల రూపాయల ఖర్చు అవుతున్నాయని దీంతో పేదలు ఎవరి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వాటికి మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తేవాలని కోరారు. ఆస్పత్రిలో రెగ్యులర్ గుండె సంబంధిత వ్యాధి వైద్యులు లేరని, వెంటనే రెగ్యులర్ డాక్టర్ను నియమించాలని అన్నారు. ఆస్పత్రిలో సిబ్బంది కూడా తగినంత మంది లేరని అన్నారు. శానిటేషన్ , పారిశుద్ధ కార్మికులు తగినంత మంది లేరని, తగినంత మందిని పెంచాలని అన్నారు. ఉన్న వారికి కూడా మూడు నెలలు ఆరు నెలలు పాటు జీతాలు సరిగా ఇవ్వకపోవడంతో వారు మధ్య మధ్యలో సమ్మెలు చేస్తుండడంతో పారిశుద్ధ సమస్య తీవ్రమవుతుందన్నారు. కార్మికులను కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా సదరన్ క్యాంపు లో కూడా సౌకర్యాలు లేకపోవడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా క్యాంపులు కూడా పెంచాలని కోరారు. అలాగే కాళ్లు విరిగిన చేతులు విరిగిన ఆర్థోపెడిక్ సంబంధించి ఎక్స్ రేలు తీసి వెంటనే ఇవ్వాలని , ఎక్రేస్ దగ్గర కనీసం మూడు నాలుగు గంటలు పడుతుందని, దీనివల్ల ప్రజలకి ఇబ్బంది అవుతుందని, రోగులకు ఆలస్యం కాకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు అలాగే రక్త పరీక్షలు దగ్గర కూడా చాలా ఆలస్యం అవుతుందని ,పరీక్షలు కూడా సుమారు మూడు నాలుగు గంటలు పడుతుందని రిపోర్టు త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు . ఆసుపత్రిలో రోగులందరికీ నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని, వారానికి ఒకసారి నాన్ వెజ్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోగులకు మందులన్నీ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంతమందికి ఈ మందులు దొరకవు బయట తెచ్చుకోండి అని చెప్పి చిట్టీలు రాస్తున్నారని ఆరోపించారు .అన్ని జబ్బులకు మందులు ఆసుపత్రిలోని ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు యర్రా శ్రీనువాసురావు, బండారు రమేష్, ఎంఏ జాబ్బర్, ఎస్కే మీరా సాహెబ్, టి విష్ణు, పి రమ్య, మెరుగు రమణా, ప్రవీణ్, మధు, ఎస్కే నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, ఎస్కే ఇమామ్, అమరావతి, కూరపాటి శ్రీను , బాగం అజితా, రాజు, సదానందం, కుటుంబరావు, పోతురాజు వెంకట్, త్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.ది.

# ప్రభుత్వ భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల పట్టాలు

## -ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో గత ప్రభుత్వంలో భూములు కోల్పోయిన రైతులకి ప్లాట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ,ఎలిమినేడు గ్రామంలో గత ప్రభుత్వంలో భూములు కోల్పోయిన రైతులకి ప్లాట్లు మంజూరు చేయించిన సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన రైతులుఅదేవిధంగా గ్రామంలో రైతులకి ఇస్తున్న ప్లాట్లు నినమైన రైతులకి చెందేలా చూడాలని అధికారులకి ఆదేశించిన ఎమ్మెల్యే పట్టా భూములకి ఎన్ఓసి ఇవ్వాలని,పట్టా భూములకు దారి ఇవ్వాలని అధికారులని ఆదేశించిన ఎమ్మెల్యే గ్రామ అవసరాలకి కొంత భూమిని గ్రామానికి కేటాయించాలని గ్రామ రైతులు కోరడం జరిగిందిగ్రామ ప్రజల అభిప్రాయం మేరకు ఎలిమినేడు లో చేసే హెచ్ఎండిఏ లేఔట్ ని ప్రజలకి అణువుగా ఉండే ప్రదేశంలో చేయాలని గ్రామ ప్రజలు

# జె.పీ. దర్గా పరిరక్షణ కోసం కాంగ్రెస్ మహాధర్నా విజయవంతం

## కాలుష్యానికి చెక్ -పవిత్ర స్థలాల రక్షణకు కాంగ్రెస్ ఉద్యమం



**కేశంపేట, నేటి శుభోదయ :** సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించిన జీవో నెం. 641ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జే.పీ. దర్గా వద్ద భారీ ధర్నా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని డంపింగ్ యార్డ్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా అనుమగల్ల రమేష్ మాట్లాడుతూ జే.పీ. దర్గా పవిత్రతను కాపాడటంతో పాటు ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, మత సామరస్యాన్ని రక్షించడమే ఈ ఉద్యమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల జే.పీ. దర్గా, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, పేంజర్ల శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయం, సేవాలాల్ మహారాజ్ దేవస్థానం, ఎస్.టి. గురుకుల పాఠశాల వంటి పుణ్యక్షేత్రాలు, విద్యాసంస్థలు కాలుష్య ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల మనోభావాలను గౌరవించి జీవో 641ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మహాధర్నాకు కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలు సంఘీభావం తెలపడం విశేషమని పేర్కొంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతకు అనుమగల్ల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, బిస కవిత కరుణాకర్ రెడ్డి, అకీల్, రూప్లా నాయక్, గిరి యాదవ్, రమణ గౌడ్, రావుల పెంటయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు ముప్పుగా చెట్ల కొమ్మలు

### -ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

**షాబాద్, నేటి శుభోదయ :** రంగా రెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధి లోని పహిల్వాన్ చెరువు కట్ట రహదారిపై చెట్ల కొమ్మలు, పొదలు రహదారిపైకి విస్తరించి ఉండటంతో నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి ద్వారా సుమారు పది గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుండగా, చెట్ల కొమ్మలు రోడ్డుకు అడ్డంగా రావడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఒకదానిని మరొకటి గుర్తించడం కష్టంగా మారింది. దీంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకునే పరిస్థితి నెలకొంది.ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు ప్రయాణించే సమయంలో చెట్ల కొమ్మలు వాహనాలకు తగులుతూ ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో చెట్ల కొమ్మలు మరింతగా వంగి రహదారిపైకి రావడంతో ప్రమాదాల ముప్పు పెరిగిందని చెబుతున్నారు.సాయంత్రం, రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చెట్ల పొదల కారణంగా రహదారి స్పష్టంగా కనిపించకపోవడంతో పాటు, ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించడం ఆలస్యమై ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.అదేవిధంగా చెట్ల పొదలు ఎక్కువగా పెరగడంతో రహదారిపై వెలుతురు కూడా సరిగా పడక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిపైకి విస్తరించిన చెట్ల కొమ్మలను వెంటనే తొలగించి, ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కేశగూడ,మరియాపూర్,మిద్దెమ్ గూడ,గొల్లుర్ గూడ,కోమరబండ, ఉభగుంట, బొబ్బిలిగామ, చిలకమర్రి ముట్పూరు టేకులపల్లి గ్రామస్థులు, సంబంధిత అధికారులను కోరుతున్నారు.





## దన్నారంలో నూతన బోరు మోటర్ ప్రారంభించిన కౌన్సిలర్ సుధాకర్



**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు ధన్నారంలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరుకు శనివారం మోటర్‌ను బిగించి నీటి సరఫరాను ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తూ, ధన్నారాన్ని మున్సిపాలిటీలో ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.అనంతరం స్థానికులు సుధాకర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి చిట్యాల చరణ్ రెడ్డి, గోవింద్, గడ్డం వినోద్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మపాలెంలో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతి

**ఖమ్మం, నేటి శుభోదయ :**
వైరా నియోజకవర్గంలోని అమ్మపాలెం గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమాన్ని శనివారం వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతి పరిశీలించారు. గ్రామంలో సిర్ కార్యక్రమం సక్రమంగా అమలవుతోందా, ఎంత మందికి గణన ఫారాలు పంపిణీ చేశారు, ఫారాలు నింపడంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులుఎదురవుతున్నాయనే అంశాలపై ఆమె స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, బీఎల్ఓతో మ కార్యక్రమం పురోగతి, ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియపై వివరాలు తెలుసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.అనంతరం గ్రామంలోని వృద్ధులను ఆప్యాయంగా పలకరించి, వారి ఓటరు వివరాలు అందాయా లేదా అనిఅడిగితెలుసుకున్నారు. అలాగే గ్రామ ఓటర్లతో మాట్లాడి వారిస మస్యలు,అభిప్రాయాలనుతెలుసుకున్నారు. కార్యక్రమం అనంతరం బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కిలారు మాధవరావు, మాజీ సర్పంచ్ చిలుకూరి నాగేంద్రమ్మ, బీఎల్ఏ కామసాని నాగేశ్వరరావు, జడ రాజకుమార్, తేజావత్ రామ్మూర్తి, తేజావత్ రామ, గ్రామ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాబు, రావెల శ్రీనివాసులు, పుప్పాల రామలింగం, దారగని వెంకటేశ్వర్లు, ఎస్కే ఇబ్రహీం, ఎస్కే చాంద్‌మియా, చవగాని సైదులు, చవగాని వెంకట పిచ్చయ్య, పసుపులేటి కృష్ణయ్య, అయినాల ముక్కంటి, చిలుకూరి ప్రసాద్, బానోతు నాగేశ్వరరావు, గుగులోత్ కృష్ణ, బొమ్మగాని వీరయ్య, జడ లక్ష్మయ్య, జడ సంగయ్య, అంబాల అయోధ్య, అంబాల ఉదయ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విక్రమ్-1 విజయవంతమైన ప్రయోగం దేశానికి గర్వకారణం




**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రైవేట్ అంతరిక్ష సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన విక్రమ్–1 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం దేశ చరిత్రలో ఒక స్వర్ణాక్షర ఘట్టమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రక విజయాన్ని సాధించిన స్కైరూట్ ఏరోస్పేస్ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులకు పువ్వాడ అభినందనలు తెలిపారు.భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఈ ఘన విజయం దేశ యువతలో సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ పట్ల మరింత ఆసక్తిని పెంపొందిస్తుందని అన్నారు. విక్రమ్–1 విజయం భారతదేశం అంతరిక్ష రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు నూతన దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు.హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న స్కైరూట్ ఏరోస్పేస్ సాధించిన ఈ విజయం తెలంగాణకు కూడా ప్రత్యేక గర్వకారణమని తెలిపారు. భారతీయ మేధస్సు, స్వదేశీ సాంకేతికత, యువ శాస్త్రవేత్తల ప్రతిభ ప్రపంచ వేదికపై మరోసారి సత్తా చాటిందని కొనియాడారు. భారత్‌ను ప్రపంచ అంతరిక్ష శక్తిగా తీర్చిదిద్దే ప్రయాణంలో ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని మాజీ మంత్రి ఆకాంక్షించారు.

## బాల్య వివాహాలు చట్ట విరుద్ధం -సి ఐ . గోపాలకృష్ణ

**చింతూరు, నేటి శుభోదయ :**
బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, నేరమని చింతూరు సిఐ గోపాల కృష్ణ పేర్కొన్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చింతూరు జూనియర్ కాలేజీలో శనివారం అంగన్వాడి కార్యకర్తలకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాతనే వివాహాలు జరపాలని పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా వివాహాలు జరిపితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మహిళ పోలీస్ స్టేషన్ సి ఐ కన్నపరాజు మాట్లాడుతూ బాల్యం లోనే బాలికలకు వివాహాలు చేయటం వల్ల అనేక వ్యాధులు వస్తాయని అన్నారు. ఎస్సై లతా శ్రీ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎవరైనా చట్టానికి లోబడి వివాహాలు జరపాల్సిందేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎస్సై సంతోష్ కుమార్, ఐసిడిఎస్ పిఓ జయలక్ష్మి , మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గారూ, డిఏపి ఇప్పించరూ

**కోదాడ, నేటి శుభోదయ :** కోదాడ నియోజకవర్గ పరిధిలో నానా అవస్థలు పడుతున్న రైతాంగానికి తక్షణమే తగినంత డిఏపిని సప్లై చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని డిమాండ్ చేసారు. ఒకవైపు వర్షాలు లేక, కరెంటు లేక, బోరుల్లో, బావుల్లో అడుగంటి పోయిన నీళ్లతో, ఆడబిడ్డల ఒంటిపై బంగారాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన చాలిచాలని డబ్బులతో నాట్లు వేద్దామని రైతన్నలు భగీరథ ప్రయత్నాలు చేస్తూ మరోప్రక్క డిఏపి దొరక్క పిచ్చోళ్ళలా ఫర్టిలైజర్ షాపుల వెంట చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎరువుల ధరలను పెంచినా, డీలర్లు బ్లాకులో అధిక ధరలకు అమ్ముతున్నా, నకిలీ ఎరువులను అంటగడుతున్నా ఏ అధికారులు, నాయకులు పట్టించు కోవట్లేదని వాపోయారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతాంగంలో ఆత్మహత్యలు తప్పవని ఆందోళన వెలిబుచ్చారు. కనుక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తక్షణమే చొరవ తీసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా రైతాంగానికి అన్ని సొసైటీలలో, డీలర్ల వద్ద అసలు రేటుకే డిఏపి అందేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.



## శంకుస్థాపనలతో సరిపెట్టొద్దు.. రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి -సీపీఎం

**వికారాబాద్, నేటి శుభోదయ :**
వికారాబాద్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మదనపల్లిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి పర్యటన సందర్భంగా కోళ్ల ఫారం సమీపంలో రోడ్లపై ధర్నా చేపట్టి జిల్లాలోని పలు గ్రామాల రహదారుల దుస్థితిని ఎత్తిచూపారు.మదనపల్లి–మోత్కుపల్లి, కోటపల్లి–బంటారం, వికారాబాద్–నస్కల్, మేకలగండి–జైదుపల్లి, పిల్లారం, మైలార్ దేవరం పల్లి, కోటిపల్లి, ఎర్రవల్లి ప్రాంతాల రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. గతంలో రోడ్లు, వంతెనల నిర్మాణాలకు వందల కోట్ల రూపాయల నిధులు ప్రకటించి శంకుస్థాపనలు చేసినప్పటికీ, పనులు మాత్రం ప్రారంభం కాలేదని విమర్శించారు.మంత్రి పర్యటన సందర్భంగా సీపీఎం, రైతు సంఘం నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచివేయలేరని హెచ్చరించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రహదారి, వంతెన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేపడతామని సీపీఎం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్, రైతు సంఘం అధ్యక్షుడు సుదర్శన్, ఇందురుపాటి గోపాల్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్‌తో పాటు పలువురు నాయకులు, రైతులు, ఆటో కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





## యువత చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాలి




**మధిర, నేటి శుభోదయ :**
నేటి యువత చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాలనీ మధిరలో యువజనోద్యమం ఏఐవైఎఫ్ కి పూర్వ వైభవం కోసం కృషి చేస్తాం అన్ని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు బెజవాడ రవిబాబు పిలుపునిచ్చారు.ఆగస్టు 4వ తేదీన మధిర ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీస్ లో జరిగే ఏఐవైఎఫ్ మధిర రూరల్,పట్టణ మహాభను జయప్రదం చేయలనీ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల.రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధోజు శ్రావణ్ లు పిలుపునిచ్చారు. శనివారంస్థానిక మధిరలోనీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో ఏఐవైఎఫ్ మధిర రూరల్, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు అయి వారి హక్కులను మర్చిపోతున్నారని, ఉద్యోగాల సాధనకై పోరాడాలని వారు అన్నారు.యువత చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాలనీ మధిరలో యువజనోద్యమం ఏఐవైఎఫ్ కి పూర్వ వైభవం కోసం కృషి చేస్తాం అన్ని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు బెజవాడ.రవిబాబు పిలుపునిచ్చారు.ఆగస్టు 4వ తేదీన మధిర ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీస్ లో జరిగే ఏఐవైఎఫ్ మధిర రూరల్,పట్టణ మహాభను జయప్రదం చేయలనీ వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రహీమ్ గారు,ఏఐవైఎఫ్ మండల,పట్టణ నాయకులు సాయి,రాజేష్,నరేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు.



**చింతూరు, నేటి శుభోదయ :**
ఏన్కూరు మండల పరిధి లోని భద్రతండ గ్రామానికి చెందిన బాదావత్ వస్త్రం. దశదిన కర్మకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదావత్ బాలాజీ, మాజీ జెడ్పిటిసి బాధావత్ బుజ్జి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధారావత్ కృష్ణ, జంకిలాల్, ధారావత్ బిక్నో, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు

## మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే ప్రాణాలే ప్రమాదంలో

### -డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండండి



**వనపర్తి, నేటి శుభోదయ**
చిన్నంబావి మండలంలో వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై రామన్ గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారులపై వాహనాలను తనిఖీ చేస్తూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై వాహనదారులకు వివరించారు. మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన వారిపై, మాదకద్రవ్యాల బారిన పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, చిన్నంబావి మండల ఎస్సై రామను గౌడ్ సూచనలు చేశారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమనీ ఎస్సై రామన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రాంబాబు, పార్వతి, అశోక్ పాల్గొని వాహనదారులకు అవగాహన కల్పించారు.

## వైరా ఆయకట్టు వరి రైతులకు సాగునీరు అందించాలి -బి ఆర్ ఎస్ డిమాండ్



**వైరా, నేటి శుభోదయ :** వైరా ఆయకట్టు వరి రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని వైరా ఆయకట్టు పరిధిలోని అధిక శాతం రైతులు వరి పంటకే ప్రాధాన్యత ఇస్తారని వైరా ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని జిల్లా బీఆర్ఎస్ నాయకులు కట్ట కృష్ణార్జునరావ్, బాణాల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ పరిధిలో సుమారు 17 500 హెక్టార్ల సాగు భూమిలో రైతులు వరి పంటకే ప్రాధాన్యత ఇస్తారని, వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ వరి సాగుకు సాగునీరు అందిస్తామని సాగునీటిని విడుదల చేసినప్పటికీ అధికారులు సాగునీరు అందించలేమని ఆరుతడి పంటలు వేసుకోవాలని గ్రామాల్లో గ్రామసభల ద్వారా తెలపటం ఎంతవరకు సభవని అన్నారు. గోదావరి జలాల ద్వారా వైరా రిజర్వాయర్ ను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేసిన తర్వాత ఎల్.విలో ప్రభావం వలన ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించడం బాధాకరమన్నారు. ఎల్లీనో ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నప్పటికీ వైరా రిజర్వాయర్ నీటిమట్టం ప్రస్తుతం 15.5 అడుగులు ఉందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్ 12 అడుగుల నీటిమట్టం ఉన్న ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుత అధికారులు సాగునీరు, వరి సాగుకు నీరు అందించలేమని ఆరుతడి పంటలను పండించడానికి సిద్ధం కావాలని కోరటం ఈ ప్రాంత రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. తక్షణమే వరికి సాగు నిర్వహించి వైరా ఆయకట్టు పరిధిలోని రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్రం పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తీసుకువెళ్లి పంటలను సాగు చేస్తుంటే వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు వచ్చినప్పటికీ సాగునీరు అందించలేమని చెప్పటం హాస్యాస్పదమని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కారుకొండ బోస్ వేముల శివకృష్ణ వైరా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు మామిడి తోట పెంపకం పై అవగాహన

### -ముఖ్య అతిథి డిహెచ్ఎస్ఓ సురేష్ ఏడిహెచ్ ఓ అరుణ.



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** యాచారం మండలంలో శుక్రవారం తెలంగాణ అగ్రికల్చర్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ మామిడి తోటలో మామిడి రైతులకు మామిడి తోటలో చేయవలసిన పునరుద్ధరణ దాని యొక్క లాభాలు వంటి అంశాల మీద రైతులకు అవగాహన కల్పించారు.అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డి.హెచ్.ఎస్.ఓ సురేష్ అలాగే ఏ.డి.హెచ్ అరుణ,ఉద్యాన శాఖ అధికారి నవీన పాల్గొన్నారు.మామిడిలో కొమ్మల కత్తిరింపులో మెలకువలు పాటించండి తెగులు, పురుగులు ఆశించకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలి ఉద్యానవన అధికారుల సూచనలు సలహాలు పాటించండిమామిడి తోటలో రైతు అప్రమత్తంగా ఉంటూ సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖ అధికారులు సూచిస్తున్నారు మామిడి తోటలో కాయలకోట పూర్తయిన వెంటనే అధికారుల సూచనలు సలహాలు మేరకు కొమ్మలు కత్తిరింపు ప్రక్రియను చేపట్టాలని సూచిస్తున్నారు.మామిడి చెట్లలో ఎండు పుల్ల, తెగుళ్లు, చెట్టు బెరడు ఎండిపోవడం, గుబురుగా ఉండటం వలన దిగుబడి తగ్గుతుంది ఇటువంటి మామిడి తోటలు మరల అధిక దిగుబడి ఇచ్చే విధంగా చేయు ప్రక్రియనే మామిడి తోటల పునరుద్ధరణ అంటారు.జూలై – సెప్టెంబర్ మధ్యలో చెట్ల కత్తిరింపు భూమట్టానికి 2–4 మీటర్ల ఎత్తులో చేయాలి మొదట చెట్టు ఆకృతి గొడుగుల వచ్చేటట్లు ప్రణాళిక చేసుకోవాలి. చెట్టు మొదల నుండి నాలుగు దిశలలో ఉన్న పెద్ద కొమ్మలను 75 సెంటీమీటర్ల పొడవు నుంచి మిగిలిన భాగాన్ని కత్తిరించాలి. చిన్న కొమ్మలైతే వాటి చివర భాగాన్ని 1.5–2 మీటర్ల పొడవు కత్తిరించాలి.కత్తిరించిన కొమ్మలకు బోడో మిశ్రమము పూయాలి కత్తిరింపు చేసిన చెట్లకు 3 గ్రాముల కాపరాక్సి క్లోరైడ్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.పునరుద్ధరణ చేసిన చెట్లకు 2 కిలోల యూరియా, 5 కిలోల సూపర్ ఫాస్ట్ ఫైట్ మరియు 1.5n కిలోల పొటాష్ ఎరువులను రెండు సమభాగాలుగా చేసి 150 కిలోల కంపోస్ట్ ఎరువుతో పాటు ఒక భాగాన్ని సెప్టెంబర్ మాసంలో మరొక భాగాన్ని జనవరి మాసంలో వేసుకోవాలి.మార్చ్, ఏప్రిల్, మే, జూన్ మాసాల్లో చిగుళ్ళు బాగా ఆరోగ్యంగా పెరగడానికి 15 నుంచి 20 రోజులకు ఒకసారి నీటి తడలోనివ్వాలిపునరుద్ధరణ చేసిన చెట్లనుండి కొత్తగా తొడిగిన రెమ్మలు, కొమ్మలు కాపు రావడానికి రెండేళ్లు పడుతుంది. కాబట్టి తోటలో వరుస మార్చ వరుసలోని చెట్లను కత్తిరించడం వల్ల రైతుకు తోటల నుంచి కొంత ఆదాయం వస్తుంది అంతే కాకుండా చెట్లను కత్తిరించిన 2 సంవత్సరాల వరకు అంతర పంటలుగా కూరగాయలను సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందుకోవచ్చు.పునరుద్ధరణ చేసిన చెట్లలో రెండు సంవత్సరాల తర్వాత క్రమంగా దిగుబడి పెరుగుతుంది.పునరుద్ధరణ చేసిన మామిడి తోటలకు ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా ఒక హెక్టార్కు 24 వేల రూపాయలు రైతుకు సబ్సిడీ రూపకంగా అందిస్తున్నారు.

## ఎమ్మెల్యే,కృషితో చౌదరిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం -కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి, నేటి శుభోదయ :**
తలకొండపల్లి మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ మెరిగే. భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్, తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి, అధ్యక్షతన నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తనను ఆదరించి అభిమానించి గెలిపించినందుకు మీ రుణాన్ని అభివృద్ధి పనులతో తీర్చుకుంటానని ఆయన పేర్కొన్నారు.చౌదర్‌పల్లికి 12 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 11 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు.నియోజకవర్గంలోని ఎక్కడ ఏ గ్రామంలో పర్యటిస్తున్న ప్రతిచోటా మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు ఇల్లు కావాలని పెద్ద ఎత్తున కోరుతున్నారని,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే తొలి విడత పూర్తైందని, ప్రస్తుతం రెండో విడత కొనసాగుతోందని, వచ్చే ఏడాది మూడో విడత కూడా అమలు చేస్తామని వెల్లడించారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, ఎమ్మెల్యే బిఆర్ఎస్ పై తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు.అధికారులు పార్టీలకతీతంగా అర్హులను గుర్తించి ఇండ్లు మంజూరులో పారదర్శకంగా వ్యవహరించాలని ఎంపీడీవోకు సూచించారు. గ్రామాల్లో ఇంకా రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం ప్రజలు ఎదురుచూడాల్సి రావడం బాధాకరమన్నారు.గ్రామీణ ప్రాంతాల తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని,భవిష్యత్తులో చేయి చాచే పరిస్థితి రాకుండా విద్యే ఆయుధమని సూచించారు. యువత మద్యం,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.తలకొండపల్లి మండలంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తున్నామని, వెల్జాల్ గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా మంజూరు చేయడం జరిగిందని,అన్ని వర్గాల పిల్లలు కలిసి చదివేలా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత ప్రభుత్వం కులాల పేరుతో విద్యార్థులను విభజించిందని విమర్శించారు.నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేశామని, ప్రజలకు రేషన్ కార్డులు,సన్నబియ్యం, ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.నియోజకవర్గంలోని ఏ ఒక్కరు కూడా నాకు సిసి రోడ్లు కావాలని అడగడానికి వినతి పత్రాలు ఇవ్వకుండా చేస్తానని సభా ముఖంగా ఎమ్మెల్యే మరో అడుగు ముందుకేసి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం పి డీ ఓ సీతారావమ్మ, ఏ పి ఓ, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ యాటా గీతా నరసింహ, ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచులు రామలక్ష్మణ్,రమేష్,మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, జైపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు యాదయ్య, రమేష్, అంబాజీ,ఏఎంసీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా,వెంకట్ రెడ్డి,శ్యాం సుందర్ రెడ్డి,నాయకులు భగవాన్ రెడ్డి,రఘు రాములు,నరసింహా రెడ్డి,రేణు రెడ్డి, ప్రదీప్ రెడ్డి, రవీంద్ర నాయక్,శ్రీశైలం,పవన్ వాల్మీకి, కాకి కృష్ణ,అజీజ్,చెన్నకేశవులు, హరీష్, రఘుపతి రెడ్డి, జ్యోతి, వార్డు సభ్యులు, శేఖర్, మల్లమ్మ, సుమతమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, మహేష్,శివలక్ష్మి , గణేష్,గ్రామ పెద్దలు మహిళలు,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు సమక్షంలో రూ.261 కోట్ల రోడ్ల పనులకు శ్రీకారం..
## వికారాబాద్ అభివృద్ధికి కొత్త దిశ -గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ నియోజకవర్గంలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి భారీ ఊతమిచ్చే రూ.261 కోట్ల విలువైన రోడ్లు, భవనాల శాఖ పనులకు శివారెడ్డిపేట ఆర్టీఓ కార్యాలయం వద్ద రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, రోడ్లు & భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, బి. మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహా మెహ్రా, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంగా వికారాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. రూ.261 కోట్లతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణం, విస్తరణ పనులు పూర్తయితే రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇంకా కొన్ని ఆకర్షణీయమైన టైటిల్స్:వికారాబాద్‌కు భారీ వరం.. కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు చేతుల మీదుగా రూ.261 కోట్ల రోడ్ల పనుల ప్రారంభంరేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి.. వికారాబాద్ రోడ్ల అభివృద్ధికి రూ.261 కోట్ల నిధులు గడ్డం ప్రసాద్ కుమార్ కృషి ఫలితం.. వికారాబాద్ రహదారుల రూపురేఖలు మార్చనున్న రూ.261 కోట్ల పనులుమంత్రులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా శంకుస్థాపన.. వికారాబాద్ అభివృద్ధికి మరో మైలురాయి

## నిరుద్యోగ యువత తరపున బీఆర్ఎస్ గళమెత్తితే ఇంత భయమెందుకు రేవంతూ?.



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :**
యువ సంగ్రామ సదస్సుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను హౌస్ అరెస్ట్ చేసిన అరాచక కాంగ్రెస్ సర్కార్.అయితే హైకోర్టు పర్మిషన్ ఉన్నా,మల్కాజిగిరి సీపీ సుమతి స్వయంగా యువ సంగ్రామ సదస్సుకు అనుమతినిచ్చినా..బీఆర్ఎస్ నాయకులను వెళ్లనివ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడం అత్యంత దారుణం.ఒకవైపు రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని పెద్ద పెద్ద నీతులు చెబుతుంటే...ఇక్కడ తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి పౌరుల రాజ్యాంగ హక్కులను నిస్సిగ్గుగా కాలరాస్తున్నాడు.నన్ను ప్రజాస్వామ్యబద్ధంగా యువ సంగ్రామ సదస్సుకు హాజరవ్వకుండా అడ్డుకుంటే..ఈ ప్రభుత్వ అణచివేతకు నిరసనగా కార్యక్రమంలో సర్కిల్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి,ఏరోళ్ల యాదయ్య,సరికొండ దుర్గేష్,వీర్లపల్లి నవీన్ కుమార్,నాగేష్,విజయ్,గిరి బాబు రాము యాద వ్, యాద య్య, నికిలేష్, ధీర జ్, ఈ . చింటూ, స తీష్ నాని,అఖిల్,ఈ.నీరజ్, బి అర్ ఎస్ వి ప్రెసిడెంట్ నికిలేష్ రెడ్డి అనుదీప్ రెడ్డి,ఆమరణ నిరాహార దీక్షకు దిగుతాను,బీఆర్ఎస్ ఉద్యమ నాయకులు కార్యకర్తలు బారి ఎత్తున సభ లో పాల్గొనడం జరిగింది.

## దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం
### -రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్








**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :**
రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ తెలిపారు.శనివారం రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంత్రి సందర్శించి పాఠశాలలోని విద్యా, క్రీడా,మౌలిక వసతులను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై ప్లేగ్రౌండ్‌లో కాసేపు క్రికెట్ ఆడారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ పాఠశాలను చూసి సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక విద్యా వాతావరణం,డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు,విశాలమైన క్రీడా మైదానాలు,బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తమ చిన్నతనంలో ఇలాంటి సౌకర్యాలు లేకపోయినా కష్టపడి చదివి ఎదిగామని, ప్రస్తుతం విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని, తల్లిదండ్రుల ఆశలు, త్యాగాలను గుర్తుంచుకోవాలని, ఓటమిని చూసి నిరాశ చెందకుండా నిరంతర సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాలలో ఏర్పడే స్నేహాలు జీవితాంతం నిలుస్తాయని, పరస్పర గౌరవం,సహకారం, ముఖ్యంగా బాలికలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విజయం అనేది ఒక్కరోజులో రాదని, ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత కూడా వినయాన్ని కోల్పోకుండా నిరాడంబరంగా ఉండటమే నిజమైన గొప్పతనమని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుంచి భవిష్యత్తులో వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, పరిపాలనా అధికారులు తయారై రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేస్తూ డైట్ ఛార్జీల పెంపు, విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం ద్వారా ప్రీ–ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో నాణ్యమైన విద్యను అందించేలా ఆధునిక మౌలిక వసతులతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కృతజ్ఞతాభావంతో చదువుకోవాలని సూచించారు. విజయం అంటే కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదని,ఎంచుకున్న ప్రతి రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో శ్రమించాలని చెప్పారు. ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణ, నిరంతర కృషితో ప్రతి విద్యార్థి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి,మంచాల్ తహశీల్దార్,ఆరుట్ల సర్పంచ్ శోభారాణి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మోస్తరు వర్షం.. రైతులో ఆనందం





**ఏన్కూరు, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో శనివారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. సాయంత్రం ఒక్కసారిగా మేఘాలు కమ్ముకుని వర్షం ప్రారంభం కావడంతో మండలవ్యాప్తంగా వాతావరణం పూర్తిగా మారిపోయింది. వర్ష ప్రభావంతో ఉష్ణోగ్రతలు తగ్గి చల్లని గాలులు వీయడంతో ప్రజలు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందారు.ఖరీఫ్ సీజన్‌లో సాగులో ఉన్న పత్తి పంటలకు ఈ వర్షం ఎంతో మేలు చేస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఈ వర్షం ఊరటనిచ్చిందన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోనూ ఇదే తరహాలో మోస్తరు వర్షం కురవడంతో పంటలకు తగిన తేమ అందుతుందని రైతులు తెలిపారు.వర్షం అనంతరం వాతావరణం ఆహ్లాదకరంగా మారడంతో ప్రజలు సాయంత్రం వేళ బయటకు వచ్చి చల్లని వాతావరణాన్ని ఆస్వాదించారు. రానున్న రోజుల్లో కూడా ఇదే తరహా వర్షాలు కురిస్తే ఖరీఫ్ పంటల ఎదుగుదలకు మరింత అనుకూలంగా ఉంటుందని రైతులు అభిప్రాయపడ్డారు.

## పేదల చికిత్సకు ఎల్వోసి..
### -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.



**నిజామాబాద్, నేటి శుభోదయ :** నియోజకవర్గంలోని అవసరమైన వారికి నిమ్స్ లో చికిత్స పొందేందుకు ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.నగరంలోని కార్యాలయంలో శనివారం ఎల్వోసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు.నగరంలోని గాజులపేటకు చెందిన తోక శ్రావణ్ కుమార్ గుండె సంబంధిత వ్యాధితో బాదపడుతున్నారన్నారు.దీంతో నిమ్స్ లో చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్వోసీ వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు.పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు.అలాగే హైదరాబాదులోని బీబీనగర్ ఎయిమ్స్ లో అత్యాధునిక సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.అత్యవసర శస్త్రసికిత్సలు అవసరమైన వారు ఎయిమ్స్ కి వెళ్లాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం వేయి కోట్లతో నిర్మించి,పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు.కావున నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు మల్కాయి మహేందర్,నాగోల్ల లక్ష్మీనారాయణ,పసునూరి రాము,ప్రసూన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## 20వ తేదీ నాటి ప్రజావాణి కార్యక్రమం రద్దు



**నిజామాబాద్, నేటి శుభోదయ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు వేయడం జరిగిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.కీలక అంశాలపై ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశం ఉండడంతో ఈ నెల 20న జరగాల్సిన ప్రజావాణిని రద్దు చేశామని అన్నారు.ఈ నెల 27వ తేదీ నుంచి తిరిగి యధావిధిగా ప్రతి సోమవారం ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు.

# పెన్నార్ లో బి ఆర్ టి యు జెండా ఆవిష్కరణ.



**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
సదాశివపేట మండలం చందాపూర్ లోని పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీలో బి ఆర్ టి యు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధ్యక్షులు రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి విచ్చేసి జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై కలిసికట్టుగా పోరాడటం జరుగుతుందన్నారు.ఈ జెండా ఆవిష్కరణలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. పెన్నార్ ఇండస్ట్రీస్ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ వీరన్న, రమేష్, ప్రసాద్, బాబు, రవీంద్ర, దుర్గాప్రసాద్, లక్ష్మణ్, పుట్టరాజు, శ్రీశైలం, అనిల్, భాగయ్య, సంతోష్ కుమార్, అనిల్, వెంకటేశం, సురేష్, కార్మికులు అధిక సంఖ్యలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు -ఉపాధ్యాయుల సమావేశం



**మంథని, నేటి శుభోదయ :**
మంథని మండలంలోని ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతి, , హాజరు, తల్లిదండ్రుల భాగస్వామ్యం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల విద్యా ప్రగతి మరింత మెరుగుపడేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. అనంతరం తల్లిదండ్రులతో పలు వాగ్దానాలు చేయించారు. ప్రతిరోజూ పిల్లలను పాఠశాలకు పంపడం, ఏదైనా కారణంతో గైర్హాజరు అయితే ఉపాధ్యాయులకు సమాచారం అందించడం, ఇంటి వద్ద నిత్యం చదివించడం, ప్రతి తల్లిదండ్రుల సమావేశానికి హాజరై విద్యార్థుల ప్రగతిపై చర్చించడం, ప్రతి నెల పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో విద్యార్థి అభివృద్ధిపై మాట్లాడడం, అలాగే ప్రతిరోజూ పాఠశాలలో జరిగిన విషయాలను పిల్లలతో ఇంట్లో చర్చించడం. అనంతరం పాఠశాల విద్యార్థులు సబ్జెక్టుల వారీగా వివిధ ప్రదర్శనలు నిర్వహించారు. భౌతిక శాస్త్రంలో న్యూట్రలైజేషన్ అంశంపై చేసిన ప్రయోగం తల్లిదండ్రులను ఆకట్టుకుంది. గణితంలో ఇంటిజర్స్ అంశంపై రూపొందించిన కృత్యం, ఇంగ్లీషులో "నో వాటర్ , నో లైఫ్ " అంశంపై విద్యార్థులు చేసిన ఉపన్యాసం, హిందీలో ఆరవ తరగతి విద్యార్థులు ఇచ్చిన స్వయం పరిచయం విశేషంగా ఆకట్టుకుని ప్రశంసలు అందుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జే. రామస్వామి, ఉపాధ్యాయులు బి. శ్రీలత, ఎండి. గియాజుద్దీన్, వి. సహేందర్, పి. పద్మజ, ఎ. మమత, కె. శ్రీవాణి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన మాజీ సర్పంచ్ అరిపొద్దీన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర -మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
సదాశివపేట మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ అరిపొద్దీన్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం మిలిగిరిపేట గ్రామ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి గారి తండ్రి అంజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మిలిగిరిపేట గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సదాశివపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, కౌన్సిలర్ కొత్తగొల్ల సోమశేఖర్, సర్పంచులు సంతోష్ గౌడ్, మునిగే నవీన్, మాజీ ఎంపీటీసీలు శివకుమార్, హనుమంతు, అహ్మద్, మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, హనుమంత్ రెడ్డి, బాలరాజ్, శేఖర్, మాజీ ఉపసర్పంచ్ పద్మశాలి రమేష్, సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్వీ ఇన్‌చార్జ్ పెద్దగొల్ల శ్రీహరి, నాయకులు పాండు నాయక్, నిజాముద్దీన్, బసవరాజ్, సద్దాం, శేఖర్, శ్రీకాంత్, సర్వేశ్వర్ యాదవ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో జన జాగరణ యాత్ర ను విజయవంతం చేయండి



**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆశనిపాతంగా మారినా నూతన పెన్షన్ విధానాన్ని ( CPS విధానమును) వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని TSCPSEU ( తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్) ఆధ్వర్యములో 33 జిల్లాల గుండా జరుగుతున్న జన జాగరణ యాత్ర మన సంగారెడ్డి జిల్లా లో జూలై 20 నాడు జహీరాబాద్ లో ప్రవేశిస్తుందిఇట్టి యాత్రలో భాగముగా జూలై 20 నాడు సాయంత్రం 6:00 గంటలకు జహీరాబాద్, రాత్రి 8:00 గంటలకు సదాశివపేట లో అలాగే జూలై 21 నాడు ఉదయం 9:00 గంటలకు సంగారెడ్డి లో యాత్ర కొనసాగుతుంది ఇట్టి యాత్ర లో జిల్లాలోని అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొనాలని TSCPSEU రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్ గారు తెలిపారు

# బహుదూర్ గూడ రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బిఆర్ ఎస్ రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని అరెస్ట్ చేయడం సిగ్గు చేటు-ధర్మ రెడ్డి.



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :**
బహుదూర్ గూడ రైతుల కు, గ్రామ స్తుల కు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బిఆర్ ఎస్ రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని అరెస్ట్ చేసి నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు, శ ంషాబాద్ మ ండ ల ం బ హ దూర్‌గూడ గ్రామంలోని 650 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకునేందుకు రైతులు,గ్రామస్తులకు మద్దతు తెలిపేందుకు సర్కిల్ నాయకులు పి.ధర్మారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు గ్రామస్తులకు సంఘీభావం తెలపడానికి రేపు ఉదయం 9 గంటలకు రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిల్స్ నుండి కార్యకర్తలు,నాయకులు పాల్గొనవలసిందిగా కోరుతున్నాను.

# 'రణభేరి' కార్యక్రమం ఒక అట్టర్ ఫ్లాప్ షో -బొబ్బిలి రామకృష్ణ




**నిజామాబాద్, నేటి శుభోదయ :**
శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ....నిజామాబాద్ జిల్లాలో ఎంపి అరవింద్ నిర్వహించిన 'రణభేరి' కార్యక్రమం ఒక అట్టర్ ఫ్లాప్ షో.అది ప్రజల కోసం పెట్టిన రణభేరి కాదు,ఆయన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి,ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఆడిన డ్రామా రణభేరి వేదికగా ఆయన మాట్లాడిన మాటలు,చేసిన ఆరోపణలు పూర్తిగా హాస్యాస్పదం.""అరవింద్..గత ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చి పసుపు బోర్డు తెస్తానని రైతులను మోసం చేశారు.ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిజామాబాద్ పసుపు రైతులకు జరిగిన న్యాయం ఏంటి? బోర్డు పేరుతో కాలయాపన చేయడం తప్ప,రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో మీరు పూర్తిగా విఫలమయ్యారు.రణభేరి సభలో రైతుల కష్టాల గురించి మాట్లాడే అర్హత మీకు లేదు.""నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీగా మీరు తెచ్చిన నిధులు ఎన్ని? కేంద్రం నుంచి జిల్లాకు సాధించిన ప్రత్యేక నిధులు లేదా ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయా? స్థానిక సమస్యలను గాలికొదిలేసి,కేవలం ప్రతిపక్షాలపై,స్థానిక నాయకులపై వ్యక్తిగత దూషణలు చేయడమే మీ రణభేరి ముఖ్య ఉద్దేశమా?"నిజామాబాద్ జిల్లా ప్రశాంతతకు మారుపేరు.ఇక్కడ కులాల మధ్య,మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలు ఊరుకోరు.మీ రణభేరి ప్రసంగాల్లో అంతా రెచ్చగొట్టే ధోరణి తప్ప,ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఎక్కడా కనిపించలేదు."ఇప్పటికైనా అరవింద్ అబద్ధాలు ప్రచారం చేయడం ఆపాలి.ఇందూర్ ప్రజలు చాలా చైతన్యవంతులు.మీ డ్రామాలను,ఎన్నికల స్టంట్లను గమనిస్తూనే ఉన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారు.కేవలం ప్రెస్ మీట్లకు,సోషల్ మీడియా హంగామాకు పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చూపించాలని డిమాండ్ చేస్తున్నాం.మాకు కూడా ఒరేయ్ గుండుగా,అరేయ్ బట్టబాస్,ఒరేయ్ అరవింద్ అని మాట్లాడటం వచ్చు కానీ దివంగత నేత డి శ్రీనివాస్ శిష్యరికంలో ఎదిగిన మాకు విలువలతో కూడిన సంస్కారం అలవర్చుకున్నామని,ఆయన కొడుకైన నువ్వు ఏం నేర్చుకున్నావన్నారు.గాంధేయవాదం మా సిద్ధాంతం అని,మా కార్యకర్తల ఓపికను పరిశీలంచకు ఓపిక నశించేంత వరకు చూడకు,రోడ్లపై తిరిగితే రాళ్లతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు.చాత్రోస్ కి గూంజ్ ద్వారా మేము విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారికి బరోసా అందిస్తుంటే మీరు రణబేరి పేరుతో విద్యార్థులను అయోమయం చేస్తూ వారికి అభద్రత భావాన్ని కల్పిస్తూ చదువును నాశనం చేస్తున్నారు.నీట్ పేపర్ లీక్ ద్వారా మా జీవితాలు నాశనం అవుతున్నాయి అని వేలాదిమంది విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ధర్నాలు చేస్తుంటే దానిపై మాట్లాడకుండా ఇక్కడ విద్యార్థుల పక్షాన ఉన్నట్టు డ్రామాలు మానుకోవాలి.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ మాట్లాడుతూ..ఒక సంస్కారం లేని వ్యక్తి నిజామాబాద్ కు ఎంపీ గా వుండటం మన దురదృష్టమని,రాష్ట్రం మొత్తం అరవింద్ పిచ్చి పనులకు చూసి నవ్వుతున్నారని అన్నారు.7 సంవత్సరాలుగా కేంద్రం నుండి నిధులు తీసుకురాకుండా 6నెలలకు ఒకసారి వచ్చి ఏదో ఒక సమావేశం,నోటికి వచ్చింది మాట్లాడటం అరవింద్ కు అలవాటు అయ్యిందాన్నారు.కేంద్రం నుండి నిధులు తీసుకురని నువ్వు రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తూ రాష్ట్ర కేంద్రం నుండి నిధులు తేవడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం సిగ్గు చేటు అన్నారు.2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులే తప్ప బీజేపీ తట్టెడు మట్టి ఇతలేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,డిసిసి కార్పొరేషన్ ఉపాధ్యక్షులు విజయపాల్ రెడ్డి,సయ్యద్ సలీం,జెండా గుడి ఛైర్మన్ లవంగ ప్రమోద్,నగర యూత్ అధ్యక్షులు మెయిన్,అధికార ప్రతినిధి గోవర్ధన్,కార్యదర్శులు హర్షద్,వహీద్,ఆకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలి -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు





**నిజామాబాద్, నేటి శుభోదయ :** ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ప్రణాళికల రూపకల్పనకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల స్పెషల్ ఆఫీసర్లు,కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు,సాగునీరు,విద్యుత్ రంగాల్లో తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ నెల 20న జిల్లా ఇంచార్జి మంత్రి నేతృత్వంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా సమావేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులపై చర్చించి,ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో అవసరమైన చర్యలు తీసుకోవడానికి అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అన్నారు.ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని,తగిన చర్యలు తీసుకోవాలని,ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని,విద్యుత్ కోతలు లేకుండా నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి,డీఆర్ఓ గీత,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీఆర్డీఓ సాయన్న,జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## TGSRTC యూనియన్ ఎన్నికల్లో TJMU ను గెలిపించండి





**సంగారెడ్డి , నేటి శుభోదయ :**
త్వరలో జరగబోయే RTC యూనియన్ ఎన్నికల సందర్భంగా జహీరాబాద్ డిపోలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ను గెలిపించాలని TJMU వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, TJMU గౌరవాధ్యక్షులు TPCC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోఫాజి అనంత కిషన్ గారు ఆర్టీసీ ఉద్యోగులను కోరారు. గత 10 సంవత్సరాల కాలంలో BRS పార్టీ కెసిఆర్ ఆర్టీసీని వంచించి మోసం చేశారని ఆయనకు మీరు తగిన బుద్ధి చెప్పడం జరిగిందని ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత RTC ఉద్యోగులకు ఒక్కొక్కటిగా అన్ని నెరవేర్చడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా పూర్తిగా ఆర్టీసీని ఆదుకుంటున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు అన్ని సమస్యలపై పరిష్కరిస్తున్నారు అని మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తారని తెలిపారు. తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆవిర్భావం 2017 నుండి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని 2019 లో కార్మిక చైతన్యత చేసి ప్రభుత్వంలో విలీనం చేయాలని అన్ని డిపోలలో పర్యటించి పోరాటం చేసిందని ప్రస్తుతం ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నందుకు మరి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం కావాలంటే జరగబోయే ఆర్టీసీ ఎన్నికల్లో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 2017 ఆవిర్భావం నుండి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేసిన యూనియన్ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ అని అదే విధంగా 2019లో 97 డిపోలలో కార్మిక చైతన్య యాత్ర చేస్తూ ప్రభుత్వంలో విలీనం చేయాలని మొట్టమొదటి సమ్మె నోటీసులు ఇచ్చిన యూనియన్ TJMU అని విలీనం గురించి అలుపేరని అలుపెరుగని పోరాటం చేసిన యూనియన్ అని TJMU అని అందుకే ఈ యొక్క యూనియన్ కు ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వంలో విలీనం అయితే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న వసతులతో పాటు సమాజంలో గౌరవం విలువ పెరుగుతాయని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో TJMU రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పల్లె కృష్ణమూర్తి, సంగారెడ్డి రీజినల్ సెక్రటరీ అంజయ్య గౌడ్, హైదరాబాద్ సిటీ రీజినల్ సెక్రెటరీ బుల్లెట్ పాండు, జహీరాబాద్ డిపో అధ్యక్షులు జిలాని,డిపో కార్యదర్శి నరసింహ, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ శశికుమార్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ అనిల్ కుమార్, ఎంఎస్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ, నరేష్ అసిస్టెంట్ సెక్రటరీలు రాజయ్య గౌడ్, సంయోద్దీన్, పి రాములు ఆర్గనైజ్ సెక్రెటరీ రాజు, పబ్లిసిటీ సెక్రటరీ ఎండి అశ్వక్, గ్యారేజ్ సెక్రెటరీ శ్రావణ్, ట్రెజరర్ ప్రభాకర్, డెలిగేట్స్ మోయిన్, నవీన్ కుమార్, IS రెడ్డి, సంగారెడ్డి డిపో సెక్రటరీ విక్రమ్, జాయింట్ సెక్రెటరీ రవీందర్, సలహాదారులు విట్టల్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుకర్, డెలిగేట్ ఆంజనేయులు, శ్రీనివాస్ మైనార్టీ అధ్యక్షుడు, మైనార్టీ అధ్యక్షుడు వాహిద్ పాషా, తదితరులను పాల్గొన్నారు.

## చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్లో కరెంటు పరికరాలు చోరీ -ఘటనపై బీజేపీ పార్టీ నాయకులు డిమాండ్





**వనపర్తి, నేటి శుభోదయ :**
చిన్నంబావి మండల పరిధిలో చిన్నమారూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి చెందిన పంప్ హౌస్ లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లో కాపర్ వైర్ చోరీ జరిగిన ఘటన స్థలాన్ని చిన్నంబావి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పరిశీలించి, దొంగలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ఆస్తులకు తగిన భద్రత లేకపోవడం వల్లే వరుసగా చోరీలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ, ఇదే ప్రాంతంలో గతంలో రెండుసార్లు చోరీలు జరిగినప్పటికీ అధికారులు అప్రమత్తం కాలేదని అన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని లిఫ్ట్ ఇరిగేషన్‌కు శాశ్వత భద్రత కల్పించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, చిన్నమారూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నిర్వహణలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన పథకంలో సామగ్రి గల్లంతైన అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే లిఫ్ట్ పరిసరాల్లో ప్రహరీ గోడ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను పటిష్ఠం చేయాలని కోరారు. తాలూకా కన్వీనర్ మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ, భారీ నీటిపారుదల శాఖ ఆధీనంలోకి వెళ్లిన తర్వాత కూడా సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే చోరీలు జరుగుతున్నాయని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మేకల చెన్నయ్య, దాసరి నారాయణ, సంపత్ కుమార్, గోపి నాయుడు, జింకల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో రైలు కోసం రైతుల భూముల స్వాధీనం..? బహదూర్గూడలో ఉద్రిక్తత.



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** శంషాబాద్ మండలం బహదూర్గూడ గ్రామంలో మెట్రో రైలు ప్రాజెక్టు కోసం రైతుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నారంటూ రైతులు దీక్ష చేపట్టారు.ఈ నేపథ్యంలో గ్రామంలో భారీగా పోలీసులు,హైడ్రా అధికారులు మోహరించారు.రైతులకు సంఘీభావం తెలిపేందుకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు ఈరోజు తెల్లవారుజామున గృహనిర్బంధం చేసి అడ్డుకున్నారు.అనంతరం వెళ్లేందుకు ప్రయత్నించగా బిజెపి నేతలకు పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకోగా,పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని కాంచన్బాగ్ పోలీస్ స్టేషన్కు తరలించారు.రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తోకల శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హఫీజ్‌పేట్ డివిజన్‌లో సర్ కార్యక్రమం పూర్తిస్థాయి విజయవంతంకై కృషి ..



**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** హఫీజ్ పేట్ సర్ కార్యక్రమం ను విజయవంతంగా నడపాలని డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం కిముఖ్య అతిథులు మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ లు పాల్గొని ఓటర్లకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఇతర ప్రతినిధులు డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్లు , బిఎల్ఓలు , అధికారులు సమావేశం ముఖ్య ఉద్దేశాలు, వ్యూహాలు భవిష్యత్తు కార్యాచరణ సర్ కార్యక్రమాన్ని ఇకపై ఏ విధంగా సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది.ప్రజా భాగస్వామ్యం ఈ ప్రోగ్రామ్‌ను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి, వారికి ఎలా చేరవయ్యేలా చేయాలనే దానిపై వ్యూహాల రచన జరిగింది.అధికారుల సమన్వయం, ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తి సమన్వయంతో కలిసి పనిచేయాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

## బహదూర్గూడలో ఉద్రిక్తత - పోలీసుల కళ్ళల్లో కారం, కుర్చీలు రాళ్లతో దాడి



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్గూడలో బుల్లెట్ రైలు కోసం భూసేకరణ,ఫెన్సింగ్ పనుల సందర్భంగా శనివారం మరోసారి ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి.వారం రోజులుగా నిరసన చేపడుతున్న రైతులు హైడ్రా అధికారులు ఫెన్సింగ్ పనులు ప్రారంభించడంతో ఆందోళనను తీవ్రతరం చేశారు.రైతులను అక్కడి నుంచి తరలించేందుకు పోలీసులు ప్రయత్నించగా,కొందరు ఆందోళనకారులు పోలీసుల కళ్ళల్లో కారంపోడి చల్లి,రాళ్లు,కుర్చీలు విసిరారు.ఈ ఘటనలో ఫ్యూచర్ సిటీ డీసీపీ యోగేష్ గౌతమ్తో తోపాటు పలువురు సీఐలు,ఎస్ఐలు గాయపడ్డారు.రైతులకు మద్దతుగా వచ్చిన బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.ఈ సందర్భంగా డీసీపీ యోగేష్ గౌతమ్ రైతులతో మాట్లాడారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్

**నిజామాబాద్, నేటి శుభోదయ :** రానున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ (లా అండ్ ఆర్డర్)మహేష్ భగవత్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గోదావరి పరివాహక ప్రాంతాలకు చెందిన జిల్లాల ఎస్పీలు,పోలీస్ కమిషనర్లతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన భద్రతా చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ,ఘాట్ల వద్ద క్రౌడ్ మేనేజ్‌మెంట్,పార్కింగ్ ఏర్పాట్లు,క్యూలైన్ వ్యవస్థ,అత్యవసర సేవలు,విపత్తు నిర్వహణ,డ్రోన్ నిఘా,సీసీ కెమెరాల పర్యవేక్షణ,కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ల పనితీరు తదితర అంశాలపై సమీక్షించారు.పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి,అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.అలాగే ప్రతి ఘాట్ వద్ద తగిన పోలీసు బందోబస్తు,మహిళా భద్రత,తప్పిపోయిన వారి కోసం సహాయ కేంద్రాలు,ప్రజలకు స్పష్టమైన మార్గదర్శక సూచికలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,అదనపు డీసీపీ అడ్మిన్ ఎన్.శుభం ప్రకాష్,నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ ఏసీపీలు ప్రకాష్ యాదవ్,వెంకటేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్




ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి, మల్లేష్, బోధన్ రూరల్ సీఐ విజయబాబు,రెంజల్ ఎస్సై గంగాధర్, నవీపేట్ ఎస్సై శ్రీకాంత్, పోలీస్ కార్యాలయం సూపరింటెండెంట్ శంకర్, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# జోగుపర్తి ఆశ్లేష జన్మదినం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపణీ



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల 4 వ డివిజన్ బిఆర్ ఎస్ అధ్యక్షులు జోగుపర్తి ప్రభాకర్ రావు కూతురు ఆశ్లేష జన్మదినం సందర్భంగా శనివారం పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపణీ చేశారు. జోగుపర్తి ఆశ్లేష పుట్టినరోజు శుభ సందర్భంగా నాలుగవ డివిజన్ మున్సిపల్ వర్కర్ల తోపాటు నాలుగు డివిజన్ జవాన్ అయిన నాగుబాయ్ కి కూడా అందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మాజీ డిప్యూటీ ఛైర్మెన్ బత్తుల మురళి ప్రసాద్, మచ్చా నరేందర్ తో కలిసి నూతన దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు తొట్టి కొమరయ్య, శ్రీనివాసరెడ్డి పూర్ణ, దుర్గ ప్రసాద్,చామకూరి వెంకన్న, చంద్రమౌళి, జహంగీర్, రామకృష్ణ, వీరబాబు, మాలోతు శ్రీను, బట్టు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులలో వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకే పోలీసు డ్యూటీ మీట్‌ల నిర్వహణ

**సంగారెడ్డి, నేటి శుభోదయ :** జిల్లా స్థాయి పోలీసు డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ టీమ్‌లకు ఈ రోజు (18-07-2026) సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన జోనల్ పోలీసు డ్యూటీ మీట్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లా స్థాయి పోలీసు డ్యూటీ మీట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడానికి, జోన్-VI (చార్మినార్) లో కమిషనరేట్స్ మినహా సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాకు చెందిన 43-మంది అధికారులు, సిబ్బందికి, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ టీంలకు ఈ రోజు జోనల్ స్థాయి డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగిందని, ఈ జోనల్ డ్యూటి మీట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఆగస్టు మొదటివారంలో మేడ్చల్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి డ్యూటి మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. పోలీసుల ప్రతిభను వెలికి తీయడానికే పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని ఈ డ్యూటీ మీట్ నందు సైంటిఫిక్ ఎవిడెన్స్, నేరం జరిగిన తర్వాత నేరస్థలాన్ని ఏ విధంగా ప్రొటెక్ట్ చేయాలి, నేరస్థలం నందు క్లూస్ ఏ విధంగా సేకరించాలి, కంప్యూటర్ పరిజ్ఞానం, మరియు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ పని తీరుపై పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ నందు సత్తా చాటి, అనంతరం నవంబర్ లో జరిగే నేషనల్ స్థాయి డ్యూటి మీట్ కు అర్హత సాధించాలి అన్నారు. దర్యాప్తు (ఇన్వెస్టిగేషన్) అనేది పోలీసుల పనితీరుకు అద్దం పట్టే కీలక అంశమని, ఈ డ్యూటీ మీట్ ద్వారా దర్యాప్తులోని మెళకువలను మరింత సమర్థవంతంగా నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి కేసును శాస్త్రీయ పద్ధతిలో, నాణ్యమైన





దర్యాప్తుతో ఛేదించినట్లయితే ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డియస్పి సురేందర్ రెడ్డి, ఎ.ఆర్.డియస్పి నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్స్ రమేష్, యస్.బి ఇన్స్పెక్టర్స్ సదా నాగరాజు, డ్యూటి మీట్ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్ నగర్ లోని పోతురాజు దేవాలయం పక్కన మసీదు నిర్మాణ పనులు



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ప్రకాష్ నగర్ లోని పోతురాజు దేవాలయం పక్కన సర్వేనెంబర్ 124/1a 124/25a భూమి యజమాని అయినటువంటి షరీఫ్ పోతురాజు దేవాలయ పక్కన మజీద్ నిర్మించడానికి పూనుకున్నాడు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆ కాలనీ వాసి.నర్రగిరి అన్నారు.ఇట్టి విషయాన్ని స్థానిక జిహెచ్ఎంసి అధికారులను కలిసి ఈ యొక్క మసీదు పోతురాజు దేవాలయాలు ఒక దగ్గర అవుతాయని వీటి వలన భవిష్యత్తులో హిందూ ముస్లిం గొడవలు ప్రారంభమై మత కలహాలకు దారితీస్తాయని ఒక మత మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న ఈ నిర్మాణాన్ని తక్షణమే ఆపాలని నర్రగిరి డిమాండ్ చేశారు.జోనల్ కమిషన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.నిర్మాణ పనులను తక్షణమే ఆఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.బలవంతంగా నిర్మాణం చేస్తే పై అధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చి ఆ తదుపరి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ప్రభుత్వం అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని అట్టి నిర్మాణ పనులు ఆపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నర్ర యాదగిరి,నర్ర శ్రీను,నర్ర రామారావు,మొక్కల విజయ్ కుమార్,మొక్కల శేఖర్,మక్కల ప్రేమ్,మక్కల నరేష్,మొక్కల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ రెయిన్ బో బడి బుడ్డోడి టాలెంట్ కు తెలంగాణ అవామి ఫిదా

**ఖమ్మం, నేటి శుభోదయ :** ప్రతి విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉండే ఉంటుంది.. అది చదువులోనైనా... క్రీడలోనైనా... జనరల్ నాలెడ్జ్ లోనైనా.. కానీ తొమ్మిదో తరగతి చదివే ఒక బుడ్డోడు తనకు తన మస్తిష్కంలో నుంచి ఉద్భవించిన ఒక యోచనను తన పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులతో పంచుకొని.. వారి సహకారంతో భారతదేశ ప్రజానీకానికి ఉపయుక్తంగా మారిన ఒక వస్తువును కనుగొన్నాడు.. ఇంతకీ ఆ బుడ్డోడు ఎవరు? ఎంటా వస్తువు.. ఏ ఊరు ఏ స్కూల్లో చదువుతున్నాడు..? అనేకదా మీ సందేహం. ఇంకెవరండి ఇదిగో చదివేయండి. ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్ బో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పి. యశ్వంత్ తన ప్రతిభను చాటుతూ సెన్సార్ సాంకేతికత ఆధారంగా పొడవును కొలిచే ఒక వినూత్న పరికరాన్ని ఉపాధ్యాయుల సహాయంతో కనుగొని ఆవిష్కరించాడు.ఈపరికరం ద్వారా ఒక వస్తువు పొడవును,ఒక ప్రదేశం ,పొడవును అత్యంత సులభంగా, వేగంగా కొలవవచ్చు. కొలిచిన పొడవును నేరుగా డిజిటల్ డిస్ ప్లే పై కనిపించేలా దీనిని రూపొందించడం విశేషం. ఈ పరికరం గరిష్ఠంగా 5 మీటర్ల వరకు పొడవున ఖచ్చితంగా కొలిచి డిస్ ప్లే లో చూపించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఆధునిక సెన్సార్ సాంకేతికతను ఉపయోగించి రూపొందించిన ఈ ఆవిష్కరణ విద్యార్థి సృజనాత్మకతకు, శాస్త్రీయ ఆలోచనా విధానానికి నిదర్శనంగా నిలిచింది. దీనిని ₹ 800/- ఖర్చుతో రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎండీ ఏర్షాద్ అహ్మద్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందిస్తూ, చిన్న వయస్సులోనే ఇలాంటి వినూత్న ఆవిష్కరణ చేయడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తి, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు "గ్లోబల్ రెయిన్బో పాఠశాల" ఎల్లప్పుడూ ముందు వుంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని శాస్త్రీయ ఆవిష్కరణలు చేసి పాఠశాలకు, తల్లి దండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థి యశ్వంత్ ను పాఠశాల అధినేత ప్రత్యేకంగా అభినందించారు.. ఈమేరకు కూసుమంచి మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, రాజకీయేతర, రాజకీయ నాయకులు, మేధావులు, విద్యావంతులు, జర్నలిస్టులు,



ఉద్యమ కారులు, ప్రొఫెసర్లు బుడ్డోడి టాలెంట్ కు సలాం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుల పోరాటంతో నందిగామ పోలీస్ స్టేషన్ నుండి కార్తీక్ రెడ్డి, రైతులను బేషరతుగా విడుదల



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని బహుదూర్‌గూడ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు తమ భూములు ఇవ్వబోమని చేపట్టిన నిరసనకు మద్దతుగా వెళ్లిన రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని మరియు రైతులను పోలీసులు అరెస్ట్ చేసి నందిగామ పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ గారితో మరియు షాద్ నగర్ బీఆర్ఎస్ నాయకులతో నందిగామ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని,రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపిన అనంతరం,పోలీసు అధికారులతో మాట్లాడి వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా,బేషరతుగా విడుదల చేయాలని కోరగా పోలీసులు ఆయనను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు అనుమతి ఉంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారు?



**షాద్నగర్, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు వెళ్తున్న తన కాన్వాయిని పోలీసులు అడ్డుకోవడంపై మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు సభ నిర్వహణకు అనుమతి ఇచ్చినప్పటికీ, పోలీసులు తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రం నుంచి సుమారు 400 వాహనాలతో భారీ కాన్వాయిగా సభకు బయలుదేరిన నవీన్ రెడ్డి బృందాన్ని ఔటర్ గోల్కొండ సమీపంలో పోలీసులు నిలిపివేశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. హైకోర్టు అనుమతి ఉన్న సభను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో తమను అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. పోలీసులు ముఖ్యమంత్రి పేరును ప్రస్తావిస్తూ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గోల్కొండ వద్ద జరిగిన తోపులాటలో పోలీసులను నిలదీసిన నవీన్ రెడ్డి, ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలు సరికావని అన్నారు.తరువాత పోలీసులతో చర్చల అనంతరం తాను సరూర్‌నగర్‌లో జరుగుతున్న యువ సంగ్రామ సదస్సుకు బయలుదేరినట్లు మీడియాకు తెలిపారు. అయినప్పటికీ కొందరు పోలీసులు తన వాహనాన్ని వెంబడిస్తున్నారని ఆరోపిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేస్తామని నవీన్ రెడ్డి స్పష్టం చేశారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఆ హామీల అమలుపై ప్రశ్నించేందుకే బీఆర్ఎస్ ఈ సదస్సును నిర్వహిస్తోందన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాల్సిన పోలీసులు ప్రజాప్రతినిధులను నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా సంచరించే హక్కును కల్పించిందని గుర్తు చేస్తూ, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని నవీన్ కుమార్ రెడ్డి మండిపడ్డారు..

## నిరుద్యోగులను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్..



**షాద్నగర్, నేటి శుభోదయ :**
ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు యువత సిద్ధం కావాలని, యువత చేతిలోనే రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా, యువతను విస్మరిస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు శనివారం హైదరాబాద్ సరూర్ నగర్లో కేటీఆర్ ఆధ్వర్యంలో తలపెట్టిన యువ సంగ్రమ సదస్సుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.. ఇందులో బాగానే ముందుగా షాద్నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఆయన గులాబీ శ్రేణులతో కలిసి సదస్కు తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులను, యువతను విస్మరిస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పాలి అన్నారు.. యువత భవిష్యత్ కేసిఆర్, కేటీఆర్ చేతుల్లోనే కలదని, మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి చేసే వరకు యువత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు చేతకాని ప్రభుత్వంనకు ఓటుతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సర్వదా సిద్ధమయ్యారన్నారు.. యువ సంగ్రామ సదస్సుకు తరలి వెళ్లేందుకు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, బుచ్చిగూడ వెంకట్ రెడ్డి భారీగా విచ్చేసిన పట్టణ కౌన్సిలర్లకు,సర్పంచులు,మాజీ ప్రజాపతినిధులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్ గూడ రైతుల పోరాటంలో అరెస్టైన బీఆర్ఎస్ నాయకులను పరామర్శించిన మంచర్ల శ్రీనివాస్



**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్గూడ గ్రామంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టు పేరుతో రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనలో పాల్గొన్న బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,శంషాబాద్ 118వ డివిజన్ అధ్యక్షులు కోలన్ ప్రదీప్ రెడ్డిలను పోలీసులు అరెస్టు చేసి నందిగామ పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ నేపథ్యంలో నందిగామ పోలీస్ స్టేషన్కు వెళ్లిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్,సాలివేంద్రి వెంకట్ రెడ్డి తదితరులు అరెస్టైన నాయకులను పరామర్శించి సంఘీభావం తెలిపారు.రైతుల హక్కులను కాపాడాలని,బహదూర్గూడలో జరుగుతున్న అక్రమ భూసేకరణను వెంటనే నిలిపివేయాలని,అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు.

## అరెస్టులకు భయపడం..

### రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది "బిఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి" హెచ్చరిక





**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహుదూర్‌గూడలో ప్రతిపాదిత బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు టెర్మినల్ కోసం భూముల సేకరణ అంశం ఉద్రిక్తతకు దారితీసింది.భూముల సేకరణ కోసం అధికారులు గ్రామానికి చేరుకోగా,ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు,సరైన పరిహారం ప్రకటించిన తర్వాతే భూములు ఇస్తామని రైతులు,గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు.ఆందోళన చేస్తున్న బాధిత రైతులు,గ్రామస్తులకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.అనంతరం ఆయనను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ విషయం తెలుసుకున్న షాద్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు రాజా వరప్రసాద్,రాంబల్ నాయక్, వంకాయల నారాయణ రెడ్డి,నక్కల వెంకటేష్ గౌడ్ నందిగామ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని కార్తీక్ రెడ్డికి సంఘీభావం తెలిపారు.రైతుల సమస్యలపై పోరాడుతున్న నాయకుడిని అరెస్టు చేయడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా నందిగామ పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,పోలీసులు అరెస్టు చేసినంత మాత్రాన తాను వెనక్కి తగ్గేది లేదన్నారు.రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.అరెస్టులతో భయపడేది లేదు.రైతులకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు.రైతుల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం" అని కార్తీక్ రెడ్డి అన్నారు.బహుదూర్ గూడ రైతులకు న్యాయమైన పరిహారం,ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు ఇవ్వకుండా బలవంతంగా భూములు సేకరించే ప్రయత్నాలు చేయడం తగదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.రైతుల హక్కులను కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్‌లో షాద్‌నగర్‌కు ప్రశంసలు..

84-SHADNAGAR AC ENUMEARATION FORM TRACKING REPORT

| Sl.No. | Name of the Mandal | Name of the AERO | Total Elector | Total EFs Digitized | EF s Digitized % | EF s Digitized Pending | EF Digitized Pending % | Total UEF | No Mapping # | Total EF s+ UEF | Total Percentage % | Final Pending Digitisalation |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Kothur | SK. Muntaz | 27336 | 21744 | 79.54 | 5592 | 20.46 | 868 | 554 | 22612 | 82.72 | 4724 |
| 2 | Nandigama | T.Saidulu | 27362 | 21570 | 78.83 | 5792 | 21.17 | 373 | 733 | 21943 | 80.20 | 5419 |
| 3 | Kondurg | Mir Azam Ali | 23404 | 20426 | 87.28 | 2978 | 12.72 | 1054 | 103 | 21480 | 91.78 | 1924 |
| 4 | Jilled-Chowdergudem | G.Jagadeeshwar | 25664 | 21726 | 84.66 | 3938 | 15.34 | 1092 | 259 | 22818 | 88.91 | 2846 |
| 5 | Keshampet | T.Rajender Reddy | 36667 | 30028 | 81.89 | 6639 | 18.11 | 1227 | 313 | 31255 | 85.24 | 5412 |
| 6 | Farooqnagar Rural | CH.Nagaiah | 50407 | 41430 | 82.19 | 8977 | 17.81 | 1649 | 302 | 43079 | 85.46 | 7328 |
| 7 | Shadnagar Municipality | V.Sunitha | 53586 | 26784 | 49.98 | 26802 | 50.02 | 2001 | 210 | 28785 | 53.72 | 24801 |
|  | Total |  | 244426 | 183708 | 75.16 | 60718 | 24.84 | 8264 | 2474 | 191972 | 78.54 | 52454 |



**షాద్నగర్, నేటి శుభోదయ :**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియలో రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కంటే షాద్‌నగర్ నియోజకవర్గం ముందంజలో నిలవడంతో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ) నిర్వహించిన కార్యక్రమాలు, SIR ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ పురోగతి నివేదికను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీనాక్షి నటరాజన్‌కు అందజేశారు. నియోజక వర్గంలో చేపట్టిన కార్యాచరణ, డిజిటలైజేషన్ పురోగతిపై ఆమె సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.అలాగే, షాద్‌నగర్ నియోజకవర్గ సర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా పురుషోత్తం రెడ్డి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడాన్ని ప్రశంసిస్తూ, మీనాక్షి నటరాజన్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయనను ప్రత్యేకంగా పరిచయం చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తల సమన్వయంతో సర్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని మీనాక్షి నటరాజన్ సూచించినట్లు వెల్లడించారు..

## ఆకలి ముందు అన్నీ సమానం..

### మనసును కదిలించిన నిరాశ్రయుల ఆత్మీయత..!



**వికారాబాద్, నేటి శుభోదయ :** ఆకలి ముందు స్థాయి, స్థానం, పరిస్థితి అన్నీ సమానమే... పంచుకోవాలనే మనసే నిజమైన మానవత్వం" అని నిరూపించింది ఆ దృశ్యం. సమాజంలో ఒకవైపు విలాసాల కోసం టన్నుల కొద్దీ ఆహారాన్ని వృథా చేస్తున్న కాలమిది. కానీ, మరోవైపు తమకు తాముగా జీవనం సాగించడం కూడా కష్టమైన స్థితిలో ఉన్న ఇద్దరు అభాగ్యులు చూపిన మానవత్వం స్థానికుల గుండెలను పిండేసింది. పెబ్బేరు బస్సు నిలయంలో శుక్రవారం కనిపించిన ఈ దృశ్యం చూసిన ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది.

**ఆకలి తీర్చిన పంపకం..**

బస్సు నిలయ ఆవరణలో బస్సులు బయటకు వెళ్లే ప్రదేశంలో మానసిక స్థితి సరిగా లేని ఇద్దరు నిరాశ్రయులు కూర్చుని ఉన్నారు. వారి వద్ద చాలా కొద్దిపాటి అల్పాహారం మాత్రమే ఉంది. ఒకరి ఆకలి తీరడమే గగనమైన ఆ కొద్ది ఆహారాన్ని.. ఆ ఇద్దరు అభాగ్యులు ఎంతో ప్రేమగా, ఒకరికొకరు పంచుకుంటూ తిన్నారు. తమకున్న కష్టాల్లోనూ తోటివాడి ఆకలిని గుర్తించి, ఆదరించిన తీరు అక్కడ ఉన్న ప్రయాణికులను, స్థానికులను ఎంతగానో కదిలించింది.

**ఆదుకునే దాతలు లేరా..?**

పెబ్బేరు బస్సు నిలయం, దాని పరిసర ప్రాంతాల్లో ఇలాంటి నిరాశ్రయులు, మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులు చాలామంది తిరుగుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."చలికి వణుకుతూ, ఎండకు ఎండుతూ ఆకలితో అలమటించే వీరికి శాశ్వత నీడ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు లేదా దాతలు స్పందించి వీరికి ఆహారం, వైద్యం, ఆశ్రయం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలి" అని స్థానిక ప్రజలు కోరుతున్నారు.బుక్కెడు బువ్వ కోసం అలమటించే ఇలాంటి అభాగ్యులను అక్కున చేర్చుకోవడానికి ప్రభుత్వ యంత్రాంగం ఇకనైనా చొరవ చూపాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# 18 ఏళ్లుగా ఇందూరు జిల్లాను ఎడారిగా మారుస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి**

**నిజామాబాద్, నేటి శుభోదయ :** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ.... గత 18 ఏళ్లుగా కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల పాలనలో ఇందూర్ జిల్లా సాగునీటి రంగంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని,దీనివల్ల జిల్లా ఎడారిగా మారుతోందని ధ్వజమెత్తారు.తెలంగాణలోని పెద్ద ప్రాజెక్ట్ అయినటువంటి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, నిజాంసాగర్ ప్రాజెక్టు గత బిఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో సాగునీరు విషయంలో నిర్లక్ష్యానికి గురైంది. అంతకు ముందు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైంది,మళ్ళీ ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైంది 30 నెలల నుండి ఒక తట్టేడు మట్టి ఎత్తింది లేదు.ఒక పైపు వేసింది లేదు.ప్యాకేజీ 21లో భాగంగా బినోల నుండి సారంగాపూర్ వరకు 900 కోట్ల రూపాయల వ్యయంతో అండర్ గ్రౌండ్ పంపింగ్ వ్యవస్థను నిర్మించారు. సారంగాపూర్ వరకు పంపులను ట్రయల్ రన్ చేసినప్పటికీ నిరుపయోగంగా ఉంది. ఎస్సారెస్పీలో నీరు అధికంగా ఉన్నప్పుడు సరైన నిర్వహణ లేక పంపులు మునిగిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతుంది.సారంగాపూర్ నుండి కొండెం చెరువు వరకు 9 కిలోమీటర్ల మేర సుమారు 1,200 కోట్ల రూపాయలతో పనులు చేపట్టారు.సారంగాపూర్ నుండి గుత్ప,అలీసాగర్ పరిధిలోని 47 వేల ఎకరాలకు నీరు అందించాలంటే 1,0000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉంటుంది.కానీ,కెనాల్ సామర్థ్యం సరిపోక ఆ నీరు బ్రిడ్జిని తాకుతోంది. గత 18 ఏళ్లుగా (గత కాంగ్రెస్, 10 ఏళ్ల బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో) ఈ కాలువల అభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు. సారంగాపూర్ నుండి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని మోపాల్, డిచ్‌పల్లి, ఇందల్వాయి, ధర్పల్లి, జక్రాన్‌పల్లి, సిరికొండ ప్రాంతాల్లోని లక్ష ఎకరాలకు సాగునీరు పైపుల ద్వారా గాని కెనాల్ ద్వారా గాని అందించాలంటే సుమారు 10 టీఎంసీల నీరు అవసరం.అయితే కెనాల్ ద్వారా 47 వేల ఎకరాలకు నీరు అందించడానికి కూడా కెనాల్ సామర్థ్యం సరిపోవడం లేదు. కాబట్టి, కెనాల్‌ను వెడల్పు చేస్తేనే లక్ష ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం దోచుకునేందుకే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు,ఆర్మూర్,బాల్కొండ నియోజకవర్గాల్లో మరో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామంటూ 18,000 కోట్ల రూపాయలతో కొండెం చెరువు కింది నుండి పైపులైన్ పనులు చేపట్టింది. బైరాపూర్, మెట్రజ్ పల్లి వద్ద భారీ పంప్ హౌస్‌లను నిర్మించినప్పటికీ,ఇప్పటివరకు ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించలేదు. మంచిప్ప, బైరాపూర్, అమ్రాద్,కల్పోల్ ఇతర తండాలో ప్రాజెక్టుల వల్ల ఒక్క ఎకరం భూమి కూడా మునగకుండా,బైరాపూర్ పంప్ హౌజ్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని భూపతి రెడ్డి,సుదర్శన్ రెడ్డి లని నేను డిమాండ్ చేస్తున్నాను.పైపులైన్ పనులు పూర్తయిన చోట కూడా,కేవలం కమిషన్ల కోసం కాలువల నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.గతంలో బాజిరెడ్డి గోవర్ధన్, కవితల మధ్య కమిషన్ల పోరులో ప్రాజెక్ట్ నలిగిపోయి నష్టపోవడం జరిగింది. ఇప్పుడు అదే రీతిలో ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి,సుదర్శన్ రెడ్డిల మధ్య కమిషన్ల కుమ్ములాటల వల్ల ప్రాజెక్టులు మరోసారి బలి అవుతుంది.నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చి,మాట నిలబెట్టుకోని కాంగ్రెస్,బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యం వల్ల ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారు.గత 18 ఏళ్లుగా సాగునీరు అందక వ్యవసాయం దెబ్బతినడంతో, జీవనోపాధి కోసం దాదాపు రెండు లక్షల మంది గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి వెట్టిచాకిరి చేస్తున్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి దూరమవ్వడానికి పూర్తిగా ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం. అన్నపూర్ణ లాంటి మన నిజామాబాద్ జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ప్రాజెక్ట్ 20,21,22 గురించి కనీస అవగాహన కూడా లేదు.ఇటువంటి అజ్ఞానంతో ప్రాజెక్ట్ ఎలా ముందుకు తీసుకెళ్తారని ఆయన ప్రశ్నించారు.18 వేల కోట్ల రూపాయల వ్యయంతో వేసిన పైపులైన్లు నేలపాలయ్యాయి.భూమి లోపల పైపులు ఉన్నా,పైన ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందని దుస్థితి నెలకొంది.సుదర్శన్ రెడ్డి,భూపతి రెడ్డి ఇద్దరికీ కమిషన్లు రావాలనే దురుద్దేశంతోనే,పాత డిజైన్ పేరుతో మళ్ళీ రైతన్నను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుంది. పాత డిజైన్ల పేరుతో మళ్ళీ రైతులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే, రైతులు తిరగబడే రోజులు వస్తాయి.ప్రాజెక్టుల విషయంలో మళ్ళీ రైతులను మోసం,రైతులు,ప్రజలను ఏకం చేసి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గద్దె భూమన్న,నక్క రాజేశ్వర్,ఓం సింగ్,ఆనంత్ రెడ్డి,కర్క గంగారెడ్డి,చింత శ్రీనివాస్ రెడ్డి,నరేష్,శంకర్ రెడ్డి, శశాంక్, జగన్ రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.




# పేపర్ లీకేజీ వ్యవహారం పై నిరసన




**ఏన్కూరు, నేటి శుభోదయ :** దేశ వ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం పై నిరసన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనిరసన కార్యక్రమానికి ఏన్కూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిరుద్యోగ యువతకు న్యాయం జరగాలని, నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతును తెలిపారు.

# బలవంతంగా బుల్లెట్ ట్రైన్ టర్మినల్ అని బస్సు టర్మినల్ అని చెప్పి బూటకపు మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం భూ కబ్జా చేస్తున్న తీరును వ్యతిరేకించారు

**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** శంషాబాద్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావ్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..శంషాబాద్ మండలంలోని బహదూర్గుడ గ్రామంలో రైతుల పొలాలను అక్రమంగా చట్ట వ్యతిరేకంగా బలవంతంగా బుల్లెట్ ట్రైన్ టర్మినల్ అని బస్సు టర్మినల్ అని చెప్పి బూటకపు మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం భూ కబ్జా చేస్తున్న తీరును వ్యతిరేకించారు.అనంతరం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులను వారికి మద్దతు తెలుపుటకు వెళ్లిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని,టిఆర్ఎస్ శ్రేణులను అరెస్టు చేయడం తీరును బిఆర్ఎస్ మండల పార్టీ తరపున తీవ్రంగా ఖండించారు.అక్రమ అరెస్టు చేసిన వాళ్లని బేషరతుగా విడుదల చేయాలని బహదూర్ గూడ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేని పెద్ద ఎత్తున భూ పోరాటం చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా,మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, నాయకులు బుర్కుంటా మహేష్ వీరాచారి, నాగేష్ నాయక్,నాగం లక్ష్మణ్,గ్రామ కమిటీ అధ్యక్షులు మహేష్ యాదవ్ కృష్ణ హేమ్లా నాయక్,శ్రీకాంత్,జంగా రెడ్డి చంద్రకాంత్, దేవేందర్, జిల్లా సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సరూర్నగర్ స్టేడియంలో జరిగే యువగర్జన కార్యక్రమనికి బయలుదేరి వెళ్ళారు.



# భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 20న కలెక్టర్ కార్యాలయాల ముట్టడి : సుంకర రామ్మోహన్ రావు



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 20న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాలను నిర్వహిం చనున్నట్లు తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆధర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయు) రాష్ట్ర అధ్యక్షులు సుంకర రామ్మోహన్ రావు తెలిపారు. శనివారం ఆయన రాజేంద్రనగర్ లో విలేకరుల తో మాట్లాడుతూ, కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ ధర్నా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో తాను పాల్గొంటానన్నారు.ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన జీవో నెం 12ను రద్దు చేసి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రభుత్వమే అందించాలన్నారు. సీఎస్ సీ సంస్థ హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలన్నారు. కార్మికులందరికి హెల్త్ కార్డులివ్వాలన్నారు. సహజ మరణానికి నష్టపరిహారం రూ. 2లక్షల నుంచి రూ. 5లక్షలకు పెంచాలన్నారు. వెల్ఫేర్ బోర్డులో ఉన్న 54 వేల పెండింగ్ క్లెయిమ్ లకు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ నెలకు రూ. 6వేలు, పిల్లల చదువుకు స్కాలర్ షిప్, గృహ వసతి, అడ్డాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వయిజరీ కమిటీ ని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. సెస్సు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలన్నారు. 2009 నుంచి రెన్యువల్ కానీ 13 లక్షలకు పైగా ఉన్న లేబర్ కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలన్నారు. ఇండ్లు లేని భవన నిర్మాణ కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అర్హత కలిగిన భవన నిర్మాణ కార్మికులకు నమోదు చేసుకున్న 15 రోజులలోగా లేబర్ కార్డులను అందచేయాలన్నారు. విచారణ పేరుతో కాలయాపన చేయవద్దన్నారు. లేబర్ కార్డు ఉండి కార్మికుడు ఏ రాష్ట్రంలో మరణించినా, నష్టపరిహారాలు ఇవ్వాలన్నారు. వరుస కార్మికుల పేర్లను బోర్డులో నమోదు చేయాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కు జరుగుతున్న పోరాటంలో కార్మిక లోకం అంతా కదిలిరావాలని సుంకర రామ్మోహన్ రావు పిలుపునిచ్చారు.

# గోదావరి అందాలను కాపాడుకోవడం మన బాధ్యత డిప్యూటీ రేంజ్ అధికారి సుధాకర్

**నిజామాబాద్ , నేటి శుభోదయ :** డొంకేశ్వర్ మండలంలోని చిన్నయానం శ్రీరామ్ సాగర్ రిజర్వాయర్ ముంపు ప్రాంతం ఆహ్లాదకరమైన వాతావరణం,చూడచక్కని పచ్చిక బయలు,అందమైన పక్షులు,కృష్ణ జింకలు చూపారులను ఆకట్టుకుంటున్నాయి.వివిధ జిల్లాల నుండి వచ్చే వన్యప్రాణా ప్రేమికులు,ప్రకృతిని ఆస్వాదించే పర్యటకులు ఈ ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఈకో టూరిజం ఆకర్షిస్తుంది.సెలవు దినాలలో పర్యటకులు ఎక్కువగా వస్తున్నట్లు తెలిపారు.పర్యటకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కూడా నందిపేట్,డొంకేశ్వర్ మండలాలలో గల గోదావరి తీరం వెంబడి గ్రామాలను ఈకో టూరిజం పేరుతో అభివృద్ధి చేసేందుకు మంచి పర్యాటక ప్రాంతంగా మార్చాలని ప్రణాళికలు చేస్తున్నది.కానీ కొందరు పర్యటనకు వచ్చిన పర్యటకులు అందాలను వీక్షిస్తూ ఆనంద అనుభూతిని పొందుతున్నారు.అంతేకాకుండా ఆనందంలో జింకలను,పక్షులను తరుముతున్నారని,అంతేకాకుండా పర్యాటకులు తెచ్చుకున్న ఆహార పదార్థాలు,ప్లాస్టిక్ కవర్లు,మద్యం బాటిల్లను అక్కడే వదిలేయకుండా డస్ట్ బిన్లలో వేయాలని,వాటిని అలాగే పారవేయడం వలన ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల ప్రకృతి అందలు వికారంగా మారుతుయని,మూగజీవులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని,మద్యం సీసాలను అలాగే వదిలేయడం వలన పగిలి మనుషులకు,మూగజీవాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని దయచేసి మన ప్రకృతిని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనం అందరి బాధ్యతగా స్వీకరించాలని అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి సుధాకర్ పర్యటకులకు,ప్రజలకు విజ్ఞప్తి చేశారు



# షాద్‌నగర్‌లో జోరుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు



**షాద్‌నగర్, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేపట్టిన లక్ష సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎంసీ సభ్యుడు మామిడి భీమిరెడ్డి ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.లయన్ రెడ్యానాయక్ భవాని ఐ కేర్ సెంటర్ ఆవరణంలో నిర్వహించిన ప్రత్యేక సభ్యత్వ నమోదు శిబిరంలో ఒకే రోజులో వంద మందికి పైగా నూతన సభ్యులను నమోదు చేసినట్లు మామిడి భీమిరెడ్డి తెలిపారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలకు సామాజిక వర్గాలన్నీ అండగా నిలవడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా మాజీ ఎంసీ సభ్యులు డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, గోవా ఆంజనేయులు, మామిడి దామోదర్ రెడ్డి సమన్వయంతో నిర్వహించారు. అలాగే లయన్ డాక్టర్ రెడ్యానాయక్, ల్యాబ్ టెక్నీషియన్ రాజశేఖర్, సందీప్ తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేశారు.అదేవిధంగా చైతన్య పాలీక్లినిక్ అండ్ డెంటల్ హాస్పిటల్లో కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుండగా, సేవాభావం కలిగిన ప్రజలు అధిక సంఖ్యలో సభ్యత్వం పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా లక్ష సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని విజయవంతం చేయడంలో షాద్‌నగర్ ప్రజలు విశేషంగా సహకరిస్తుండటం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు.

# సర్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్..




**శేరిలింగంపల్లి , నేటి శుభోదయ :** ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్రమంలో పాల్గొని, స్థానిక ప్రజలతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించాను.సర్ ద్వారా ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయి ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, అవసరమైతే కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని లేదా వివరాలను సవరించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజ మోహన్ రావు, నాగరాజ్ యాదవ్, సన్నీ యాదవ్, వెంకటేశ్వర్లు, ప్రేమ్ సాయి, మల్లికార్జున్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ సిఐ జయరామ్, డిఐ విజయ్ నాయక్ లని మర్యాద పూర్వకంగా కలిసిన నడిగడ్డ తండా కమిటీ..



**మియాపూర్, నేటి శుభోదయ :** మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి ఐ. ఆర్ జయరామ్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ విజయ్ నాయక్ లని గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తాండ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కాలువతో సత్కరించి, పూల బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులుఅధ్యక్షులు సభవత్ హన్మ నాయక్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ గౌరవ అధ్యక్షులు రెడ్యా నాయక్ ఉపాధ్యక్షులు నాయిని రత్న కుమార్ కోశాధికారులు ఎన్. దేవా నాయక్, మాదిలేటికమిటీ సభ్యులు తిరుపతి రాథోడ్, వడ్త్యా క్రిష్ణ నాయక్, అంగోత్ మోతిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు అండగా ఎల్లప్పుడూ ఉంటా..



**షాద్నగర్, నేటి శుభోదయ :** తెలంగాణ ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని, ఉద్యమకారుల కోసం ఎలాంటి సహాయానికైనా తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తన సొంత నిధులతో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణను తెలంగాణ ఉద్యమకారులందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక (టీయూజేఏసీ) నాయకులుగౌరవ అధ్యక్షుడు పినపాక ప్రభాకర్, అధ్యక్షుడు టిజి శ్రీనివాస్ నేతృత్వంలో ఆయా పార్టీలకు, సంఘాలకు, మీడియాకు చెందిన ఉద్యమకారులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అమరవీరుల స్థూపం నిర్మాణానికి అభినందనలు తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమకారుల త్యాగాలను గౌరవిస్తూ తన సొంత నిధులతో అమరవీరుల స్థూపాన్ని నిర్మించడం ద్వారా ఉద్యమంపై తనకున్న నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా టీయూజేఏసీ నాయకులు మాట్లాడుతూ, ధ్వంసమైన తెలుగుతల్లి విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, తెలంగాణ రైతాంగ పోరాటంలో కలాన్ని గన్నుగా మార్చి పోరాడిన మహనీయుడు షోయబుల్లా ఖాన్ విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ప్రతి ఉద్యమకారుడిని గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించేలా కృషి చేస్తానన్నారు. ఉద్యమకారులు ఏ సమస్యతో వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం పూర్తయిన వెంటనే టీయూజేఏసీ నాయకులు కోరిన మేరకు తెలంగాణ తల్లి మరియు షోయబుల్లా ఖాన్ విగ్రహాలను కూడా తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.రేపు జరిగే అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూజేఏసీ సలహాదారులు వంగూరి గంగిరెడ్డి, ఎండి ఖాజా ఫాషా (కేపీ), పంది వెంకట్రాంరెడ్డి, లట్టుపల్లి మోహన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పినపాక ప్రభాకర్, అధ్యక్షుడు టీజీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనుముల శ్రీధర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు జాంగారి రవి, బుద్దల జంగయ్య, అదెట్ల రాజు, కోశాధికారి కొండోజు వంశీకృష్ణ, నాయకులు బిశ్వా కృష్ణయ్య, ఎన్. రతన్ నాయక్, మూల జనార్దన్, కరుణాకర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన జీ.హెచ్.ఎం.సీ చట్టం 1955 స్థానంలో ప్రతిపాదించిన క్యూర్ బిల్లుపై చర్చ : సీతారాం దూలిపాళ





**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** సీతారాం దూలిపాళ ఆధ్వర్యంలో జరిగిన ది సిటీజన్స కౌన్సిల్ ముఖ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన జీ.హెచ్.ఎం.సీ చట్టం 1955 స్థానంలో ప్రతిపాదించిన క్యూర్ బిల్లుపై చర్చ జరిగిందన్నారు.అందులో ఎకగ్రీవ తీర్మానంగా ముఖ్య అభ్యంతరాలు,సూచనలు క్రింది విధంగా ఉన్నాయి.ప్రభుత్వం తలపెట్టిన వికేంద్రీకరణ కాస్తా కార్పొరేషన్ ను బలోపేతం చేయాల్సిన దానికి బదులు స్వపరిపాలనను,కార్పొరేషన్ అధికారాలను పరిమితం చేసి అత్యధిక అధికారాలను రాష్ట్ర అపేక్ష కౌన్సిల్ ఆధీనంలో కేంద్రీకరించడం ద్వారా 74వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి పూర్తి విరుద్ధం, నిర్ణయాధికారాలను అపేక్ష కౌన్సిల్ వద్ద కేంద్రీకరించడం వల్ల పట్టణ స్థానిక సంస్థల స్వయం ప్రతిపత్తి ఎక మొత్తంగా దెబ్బతింటుంది.ఆర్థిక అధికారాల పై స్పష్టత లేదు,జోనల్ కమిషనర్లు,డిప్యూటీ కమిషనర్లలకు తగిన ఆర్థిక అధికారాల బదలాయింపులు లేవు.అలాగే కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ,మేయర్ తదితర అధికారుల ఆర్థిక అధికారాలపై స్పష్టమైన నిబంధనలు లేకపోవడం వల్ల పరిపాలనలో జాప్యం,బాధ్యతా రాహిత్యం ఏర్పడే అవకాశం మెండుగా ఉంది.ప్రజా ప్రతినిధుల పాత్రను నిర్వీర్యం చేయడంలో భాగంగా ప్రతిపాదిత వ్యవస్థ పూర్తిగా అధికార యంత్రాంగం ఆధారంగా ఉండి,ఎన్నికైన ప్రజాప్రతినిధుల పాత్రను విధాన రూపకల్పన, నిర్ణయాలు, అమలు, పర్యవేక్షణ వంటి అంశాలలో గణనీయంగా తగ్గిస్తోంది. వార్డు కమిటీలను తప్పనిసరి చేస్తూ,నెలసరి సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను స్టాండింగ్ కమిటీ,కార్పొరేషన్ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి.అట్లాగే పౌర సమాజ సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల నిపుణులు, సామాజిక కార్యకర్తలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి. కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు కార్పొరేషన్ పరిధిలో ఏర్పడే ఆర్థిక,ప్రణాళిక,ప్రజారోగ్యం,ఇంజినీరింగ్,పర్యావరణం,పారిశుద్ధ్యం తదితర అన్ని కమిటీలలో తప్పనిసరిగా ప్రాతినిధ్యం కల్పించాలి.ఆస్తి పన్ను సమస్యలకు అసలు పరిష్కారం లేదు, పూర్వ గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల నుంచి కొనసాగుతున్న ఆస్తి పన్ను అసమానతలకు ఎలాంటి పరిష్కార యంత్రాంగాన్ని బిల్లులో ప్రతిపాదించలేదు.క్యాపిటల్ వ్యాల్యు ఆధారిత పన్ను విధానం మధ్యతరగతి,దిగువ మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం మోపుతుంది.స్టాంపులు,రిజిస్ట్రేషన్ల అధికారిక శాఖ మార్గదర్శక విలువలు,వాస్తవ మార్కెట్ విలువల మధ్య ఉన్న వ్యత్యాసాలను సరిచేయలేదు.పైపెచ్చు రిజిస్ట్రేషన్ ద్వారా ఆస్తుల కొనుగోలు చేసిన పన్ను చెల్లింపుదారులు అధిక స్టాంప్ డ్యూటీ,రిజిస్ట్రేషన్ ఛార్జీలు, సేవా ట్యాక్ష భారం భరించాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది.నీటి సరఫరా,మురుగునీటి ఛార్జీల వార్షిక పెంపు ప్రతి సంవత్సరం స్వయం చాలకంగా పెంచే ప్రతిపాదన ప్రజలపై అనవసర ఆర్థిక భారాన్ని మోపుతుంది.సేవల నాణ్యతకు హామీ లేకుండా ఛార్జీల పెంపు సమంజసం కానే కాదు.సమన్వయంతో కూడిన వికేంద్రీకృత పరిపాలన ద్వారా క్యూర్ ప్రాంతంలో పనిచేసే అన్ని ప్రభుత్వ శాఖలు,బోర్డులు,కార్పొరేషన్లు,ప్రజా రంగ సంస్థలు మరియు ఇతర ఏజెన్సీలు కార్పొరేషన్‌కు జవాబుదారీగా ఉండాలి.సమర్థవంతమైన,సమన్వయ పూర్వకమైన,ప్రజాకేంద్రిత పట్టణ పరిపాలన కోసం అవన్నీ ఎన్నికైన కార్పొరేషన్ ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణలో పనిచేసే విధంగా చట్టంలో నిబంధనలు ఉండాలి,ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ ప్రకారం మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ఇతర ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు జాతీయ,రాష్ట్ర,అధికారిక కార్యక్రమాలలో అనుసరించాల్సిన ప్రోటో కాల్‌ను బిల్లులో స్పష్టంగా నిర్దేశించాలి. 74వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి అనుగుణంగా పరిపాలనా,ఆర్థిక,కార్యనిర్వాహక అధికారాలను పట్టణ స్థానిక సంస్థలకు బదలాయించి,నిజమైన స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేసే విధంగా క్యూర్ బిల్లును రూపొందిస్తూ, క్యూర్ బిల్లు కేవలం జీ.హెచ్.ఎం.సీ చట్టం 1955 ప్రత్యామ్నాయంగా కాకుండా,ప్రజాస్వామ్య వికేంద్రీకరణను బలోపేతం చేసే చట్టంగా రూపు దిద్దుకోవాలి.ఎన్నికైన కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు,వార్డు కమిటీలు,పౌర సమాజం పాత్రను పెంపొందిస్తూ,అన్ని పట్టణ సేవల సంస్థలను కార్పొరేషన్‌కు జవాబుదారీగా చేసే విధంగా చట్టంలో నిబంధనలు ఉండాలని,అప్పుడే ప్రజల భాగస్వామ్యంతో కూడిన,పారదర్శకమైన,జవాబుదారీ తనం గల సమర్థవంతమైన పట్టణ పాలన సాధ్యమవుతుందని ది సిటీజన్స కౌన్సిల్ తరపున సీతారాం దూలిపాళ,ఉపేంద్రనాథు రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,షేక్ ఆరిఫ్ మహమ్మద్, రామ సుబ్బారెడ్డి,విద్యా సాగర్, దిలీపు కక్కడ,బదరీనాథ్,గోపాలకృష్ణ,రామ చంద్ర రావు,అను కపూర్,శ్రీధర్ రెడ్డి,నరేష్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండలంలోనీ రైతులకు ఎల్‌నినో ప్రభావంపై అవగాహన





**మిడ్జిల్, నేటి శుభోదయ :** మిడ్జిల్ మండల కొత్తపల్లి, వేముల గ్రామాలలో ఎల్‌నినో (El Nio) పై వ్యవసాయ విస్తరణ అధికారులు గౌస్, శివలీల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, ఈ సంవత్సరం ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ పరిస్థితుల్లో రైతులు వర్షాధార పంటల సాగులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ సూచిస్తోంది.తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటలకు ముఖ్యంగ వరి కి బదులుగా తక్కువ వ్యవధి, తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలి. ముఖ్యంగా జొన్న, సజ్జ, రాగి, పెసర, మినుము, కందులు, నువ్వులు, వేరుశెనగ వంటి పంటలను సాగు చేయడం అనుకూలంగా ఉంటుంది.వర్షాలు ఆలస్యంగా ప్రారంభమైనట్లయితే ఆలస్య విత్తనానికి అనువైన స్వల్పకాలిక వరి రకాలను మాత్రమే ఎంపిక చేసుకోవాలి. రైతులు ధృవీకరించిన విత్తనాలను వినియోగించడం, నేలలో తేమను నిల్వ ఉంచేందుకు అంతర దుక్కులు, మల్చింగ్ వంటి పద్ధతులను పాటించడం మంచిది.పంటల ఎంపిక, విత్తనాల లభ్యత, సాంకేతిక సలహాల కోసం రైతులు సమీప వ్యవసాయ విస్తరణ అధికారులను లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.మిడ్జిల్ మండలంలోని రైతులు వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు పంటల ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ డోలు మంగమ్మ, వేముల సర్పంచ్ నాగమ్మ ఆంజనేయులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## బోనం మోసే మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం

**- ముప్పిడి కిరణ్ హామీ**



**సికింద్రాబాద్, నేటి శుభోదయ :** ఉజ్జయిని శ్రీ మహంకాళి అమ్మవారి దర్శనాన్ని భక్తులకు వేగవంతంగా అందించేందుకు ట్రస్ట్ బోర్డు 14 మంది సభ్యులు కృషి చేస్తారని ట్రస్ట్ బోర్డు సభ్యుడు ముప్పిడి కిరణ్ తెలిపారు. భరణి టవర్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గట్టాల కార్యక్రమానికి ముందుగా నిర్వహించిన ఈ సమావేశంలో, ట్రస్ట్ బోర్డు సభ్యునిగా వచ్చే రెండు సంవత్సరాలు అమ్మవారికి సేవ చేసే అవకాశాన్ని కల్పించినందుకు పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ ఇన్‌చార్జి డా. కోట నీలిమకు ముప్పిడి కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎండోమెంట్స్ శాఖ మంత్రి కొండా సురేఖ, ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కూడా ధన్యవాదాలు తెలిపారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా తలపై బోనం మోసుకొస్తున్న మహిళలు, శిశువులతో వచ్చే భక్తులకు దర్శనంలో ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రామ్‌గోపాలపేట డివిజన్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్, మాజీ బోయిన్పల్లి మార్కెట్ చైర్మన్, మాజీ ఏపిటిఎస్ డైరెక్టర్ ముప్పిడి గోపాల్, కమిటీ సభ్యులు గంట గీత, శివలాల్ ప్రసాద్, రాకేష్ అగర్వాల్, మల్లికార్జున్, దేవి వరప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువ సంగ్రామ సదస్సు"కు బయలుదేరిన రాజేంద్రనగర్ బిఆర్ఎస్ శ్రేణులు



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆదేశాల మేరకు సరూర్ నగర్ "యువ సంగ్రామ సదస్సు"కు బయలుదేరిన రాజేంద్రనగర్ నియోజకవర్గము కాటేదాన్,మైలార్దెవపల్లి యువత,నిరుద్యోగ యువత కోసం వెంకటేష్ అన్న రణం.యువతను దగా చేసిన రేవంత్ సర్కార్‌ను నిగ్గ దీసేందుకు..'యువ సంగ్రామ సదస్సు'కు రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో భారీగా బయలుదేరిన యువత,నాయకులను అడుగడుగునా పెద్ద ఎత్తున నినాదాలతో యువతా పర్లి వెళ్లారు.ఈ మోసపు రేవంత్ సర్కార్ అంతు తేల్చుదాం!! అంటూ స్లోగన్లతో,ప్లకార్డులతో కదముదొక్కిన యువత,గులాబీ శ్రేణులు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..హైకోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ “యువ సంగ్రామ సదస్సు”ను అడ్డుకునేందుకు రేవంత్ ప్రభుత్వం కుట్రలు,యువ సంగ్రామ సదస్సుకు హాజరుకాకుండా అడుగడుగునా పోలీసులతో అడ్డంకులు సృష్టించిన అదరక బెదరక ప్రజాస్వామ్య పద్ధతిలో నిరుద్యోగ సమస్యలు,యువత హక్కుల సాధనకై సదస్సుకు హాజరు కావడం జరిగిందని తెలిపారు."కోర్టు అనుమతితో సభ నిర్వహిస్తుంటే అడ్డుకోవడం ఏంటి? నిరుద్యోగుల పట్ల వివక్ష చూపడం రేవంత్ ప్రభుత్వానికి తగదు" అని వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంకటేష్ తో పాటు యాదగిరి,భాస్కర్,కాటేదాన్ కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను, వెంకటరమణ, అశోక్ కుమార్, సునీల్, అనిల్, రాజకుమార్,బొడ్రాయి శివ,సరికొండ దుర్గేష్,యాదయ్య, సులేమాన్ డివిజన్ అధ్యక్షులు జహీర్ ఖాన్,మొహమ్మద్,నహీముద్దీన్,శివ,పైల్వాన్ రాజు,కార్తీక్,తిరుపతి,పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు .

## రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి యువ సంగ్రామ సదస్సుకు బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ.

**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు శనివారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న యువ సంగ్రామ సదస్సుకు భారీగా తరలివెళ్లారు.గగన్‌పహాడ్ ప్రాంతం నుంచి బీఆర్ఎస్ నాయకుడు శీలం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో యువత,కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరారు.ఈ కార్యక్రమంలో పోరెడ్డి ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, దుర్గేష్,నాగేష్,వెంకటేష్ గౌడ్,పాపిరెడ్డి,మల్లారెడ్డి,సతీష్,గిరిబాబు,విజయ్ యాదవ్,బాలు తదితరులు పాల్గొన్నారు.



## స్వంత మండలంపైనా మంత్రి జూపల్లికి నిర్లక్ష్యమా..?

- మండలంలో వరుస దొంగతనాలపై బీఆర్ఎస్ ధ్వజం
- చిన్నమారూరు లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలో ఘటన
- రాత్రి వేళల్లో నిఘా లోపం.. లస్కర్ల పనితీరుపై అనుమానాలు..!
- నిరుపయోగంగా మారిన గత ప్రభుత్వ సీసీ కెమెరాలు







**చిన్నంబావి, నేటి శుభోదయ :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్ర పరిధిలోని పెద్దమారూర్ గ్రామ సమీపంలో గుర్తు తెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి, కాపర్ (రాగి) వైర్‌ను దొంగిలించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ సమాచారం అందుకున్న బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పరిసరాలను కూడా సందర్శించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గజ్జల ఈదన్న, మాజీ జెడ్పీటీసీ వెంకటరమణమ్మ, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ గోవిందు, శ్రీధర్ రెడ్డి, చిన్నమారూర్ సర్పంచ్ మద్దూరి శంకర్ రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సొంత మండలంపై ఇంత చిన్నచూపా..?**

"ఈ మండల పరిధిలో గతంలో కూడా అనేక దొంగతనాలు జరిగాయి. ఇది స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు గారి సొంత మండలం అయినప్పటికీ, శాంతి భద్రతల విషయంలో ఇక్కడి ప్రజలకు రక్షణ కరువైంది. తన సొంత మండలంపై మంత్రి గారికి ఇంత చిన్నచూపు ఎందుకు?" అని నాయకులు ప్రశ్నించారు. గతంలో జరిగిన దొంగతనాలపై నమోదైన పాత కేసులను కూడా పోలీసులు ఇప్పటివరకు త్వరగా పరిష్కరించలేకపోయారని మండిపడ్డారు.

**నిర్లక్ష్యపు నిద్రలో సిబ్బంది. . సీసీ కెమెరాలున్నా దండగేనా..?**

మరోవైపు ఈ దొంగతనం వెనుక స్థానికంగా పని చేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని స్థానిక ప్రజలు బలంగా అనుమానిస్తున్నారు. ముంపు బాధితుల కోటా (ఆర్ అండ్ ఆర్ 90 జీవో) కింద లస్కర్ ఉద్యోగాలు పొందిన కొందరు సిబ్బంది రాత్రి వేళల్లో క్షేత్రస్థాయిలో విధులకు సరిగ్గా హాజరుకాకపోవడం వల్లే దొంగలు ఇంతలా బరితెగిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇక్కడ భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం వాటి నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ నిఘా నేత్రాలను నిరంతరం పర్యవేక్షించి, సరిగ్గా వినియోగించుకుని ఉంటే ఈ రోజు దొంగలు పట్టుబడేవారని, కానీ అధికారుల నిర్లక్ష్యంతో ఆ కెమెరాలు ఉత్సవ విగ్రహాలుగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చిత్తశుద్ధి నిరూపించుకోవాలి:**

ఇకనైనా చిన్నంబావి మండల ప్రజలపై, రైతులపై మంత్రి గారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే స్పందించి తన నిజాయితీని నిరూపించుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి, పాత కేసులతో పాటు తాజా దొంగతనం కేసును త్వరగా చేధించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620